Vadrevu Ch Veerabhadrudu

# SONG of MY VILLAGE

## Selected Poems 1982-1992

A bilingual edition



Vadrevu Ch Veerabhadrudu

# SONG OF MY VILLAGE

## Selected Poems 1982-1992

A bilingual edition

# Song of My Village

Selected Poems 1982-1992 : A bilingual edition

Translated from Telugu by the poet himself

**Vadrevu Ch Veerabhadrudu**

November, 2025

Cover image: The poet in his early twenties, photographed at Korukonda, Rajahmundry.

Composing and Lay-out
Vadrevu Ch Veerabhadrudu

Back cover photography:
AmruthaPurna Vadrevu

e-book released by
Vadrevu Ch Veerabhadrudu
First Floor, House No.56, Navodaya Colony
Mehdipatnam
HYDERABAD, Telangana state, 500 028
chinaveera@gmail.com
mobile: +91 94909 57129

For more resources please visit:
www.chinaveerabhadrudu.in

In memory of **CVS Maheshwar** (Mahesh), and in fond remembrance of the days spent together in Rajahmundry from 1982 to 1987

## వరసగా

**నిర్వికల్ప సంగీతం** (1986) నుంచి


| | |
|---|---|
| నా కవిత్వం | 10 |
| స్వప్నబద్ధ | 12 |
| విఫలదగ్ధత్వం | 14 |
| నిరీక్షణ గురించి గీతం | 18 |
| Poem Experienced | 20 |
| నిద్రిస్తున్న స్వప్నం | 22 |
| నిర్వికల్ప సంగీతం | 24 |
| అజంతాగారు నా కవిత చదివినప్పుడు | 26 |
| సంశయగ్రస్త గీతం | 28 |
| వెళ్ళిపోతున్న వరదల్ని వెనక్కి లాగాలని | 30 |
| అగ్ని ప్రవేశం | 32 |
| అనలం, అమృతం | 34 |
| సంధ్యావందనం | 36 |
| తురీయం | 38 |
| బలిరక్కసిపూవు | 40 |
| గృహోన్ముఖంగా | 42 |
| కవికోకిల | 44 |
| కఠోపనిషత్ | 46 |
| మా కవిత్వం | 48 |
| నేను కవిత్వం రాయలేని కవిని | 50 |
| అన్వేషణ గురించి గీతం | 52 |

# Contents

from *Nirvikalpa Sangitam* (1986)

| | |
|---|---|
| My poetry | 11 |
| Dreambound | 13 |
| Only smoke, Never flame | 15 |
| Awaiting: A Poem | 19 |
| The Waiting Is Over | 21 |
| Dreams Dormant | 23 |
| Music Without Shadows | 25 |
| When Poet Ajanta Read My Poem | 27 |
| On the Shore of Doubt | 29 |
| Why This Longing | 31 |
| The Flame I Crave | 33 |
| Fire and Nectar | 35 |
| Sandhyavandanam | 37 |
| Beyond North | 39 |
| Argemone mexicana | 41 |
| Homeward Bound | 43 |
| The Poet-Nightingale | 45 |
| Kathopanishad | 47 |
| Only Today | 49 |
| I'm a Poet, But I can't Compose | 51 |
| A Leaf Away | 53 |

స్వప్నావిష్ట తంద్రాలసత 54

జీవించడం ఒక లీల 58

మోహనదాస్ కరంచంద్ గాంధీ 60

పుట్టినరోజు గీతం 62

సంగీతా ఘోష్ 64

Poem of Pity 68

నా ఊరు గురించి గీతం 72

**ఒంటరిచేల మధ్య ఒక్కత్తే మన అమ్మ** (1995) నుంచి

కందుకూరి వీరేశలింగం గారికి 78

సెలవు రాజమండ్రీ,సెలవు 80

గోపీచంద్రుడికి మూడు పద్యాలు 84

హైదరాబాదు: రెండు పద్యాలు 88

ఇప్పుడు రాస్తున్న కవిత 94

నూర్‌జహాఁ 96

నటాషా! నటాషా! 100

దండకారణ్యంలో రెండువారాలు 102

ఊడ్పులు 106

ఆకుపచ్చని జీవకాంతి 110

ఓల్డ్‌స్పైస్ మస్క్ 112

కానుగచెట్ల గుబుర్లలో 114

ప్రేమించడమంటే 116

ముంచుకొస్తున్న వానలు 118

ఒంటరిచేల మధ్య ఒక్కత్తే మన అమ్మ 120

పసిపిల్లలు ఆ కళ్ళు 122

ఒక్క మహాలింగనంతో 124

A Languid Dream 55
The Joy of Living 59
Mohandas K Gandhi 61
A Birthday Poem 63
Sangita Ghosh 65
Poem of Pity 69
Song of My Village 73

from ***Ontari Chela Madhya Okkatte Mana Amma*** (1995)

To Kandukuri Viresalingam 79
My Beloved City, Farewell 81
A Tryptich to My Friend 85
A Dyptich to Hyderabad 89
The Poem I Write Today 95
Noor-Jehan 97
Natasha! Natasha! 101
In Dandakaranya: Two Weeks 103
Planting Paddy 107
A Green Light Full of Light 111
Old Spice Musk 113
Under a Canopy of Pongamia 115
A Pious Sin 117
Engulfing Rains 119
In the Lonely Fields, Alone, Our Mother 121
Small Children, Those Eyes 123
Not in a Single Day, Nor in a Single Way 125

From

# *Nirvikalpa Sangitam (1986)*

On 28th March 1986, when I launched my first poetry collection *Nirvikalpa Sangitam* (Music Without Shadows), I was twenty-four and had no idea that I would continue this poetic journey for the next four decades. The book was released by my grandmother in the presence of poets and scholars at the historic Gowthami Library, Rajahmundry. Almost overnight, it became my calling card in Telugu literary circles.

I was born in a tiny tribal village in the Eastern Ghats, Sarabhavaram, now located in the Sri Alluri Sitaramaraju district of Andhra Pradesh, primarily a Kondareddi settlement nestled among lush forests and blue hills. The splendor of changing seasons, the village songs, the tribal festivals, and the innocence of rural life left a lasting impression on my heart. Separated from my parents and homeland early for my studies, I developed a lifelong haunting homesickness.

Due to my family's financial difficulties, I had to discontinue my undergraduate studies and take a position as a telephone revenue assistant-essentially a billing clerk-in the office of the Divisional Engineer, Telecommunications, at Rajahmundry. My daily routine resembled the life of a clerk in 19th-century Russian literature: I lived  in a single room, where loneliness, financial hardship, and the drudgery of billing work slowly engulfed me.

Shortly after I joined a job, my village and the entire region entered a tumultuous phase. The tribals had long been subjected to oppression, exploitation, and land alienation, sparking




successive revolts throughout the 19th and 20th centuries. Despite government measures to safeguard tribal interests in these Fifth Schedule areas, exploitation persisted, giving way to Maoist unrest in the early 1980s. Since my father worked as a village revenue officer, our family was caught in the upheavals of those times.

But there was a silver lining. Rajahmundry, the cradle of Telugu literature since the 11th century, embraced me into its vibrant literary community. Two great stalwarts-Mallampalli Sarabhayya (1928-2007) and R.S. Sudarshanam (1927-2001)-mentored me. An informal group of young writers and poets provided the warmth and solace I desperately needed.

This new environment awakened the poet within me. In no time, I gave up my ambition for a career and got immersed in the alluring and deeply satisfying world of poetry. I spent countless nights on the banks of the river Godavari along with my young friends, fondly reciting Telugu poetry and fervently discussing modern world poetry ranging from Walt Whitman to Japanese haiku. In those days, the only news that mattered to us was that a poem had been written by a friend, or a visiting poet had arrived, or a new interpretation was offered of an age-old poem from Sanskrit or Telugu. Gowthami Library, one of the largest in the Telugu states, was our temple of learning besides the banks of the river Godavari.

When I look back on those days, that life appears like a chapter from a German Bildungsroman-a time when poetry shaped not just my art, but my very soul.

# నా కవిత్వం

ప్రజల కోసం కాదు, సాహిత్య విమర్శకుల అమోదముద్ర కోసం కాదు, నా కీర్తి కోసం కాదు, నిజానికి నా కవిత్వం మీకు తెలిసిన కారణాల వల్ల కాదు.

నా తృష్ణ, నా ప్రశ్న, నా తత్త్వం, నా అభిలాష, ఒకటేమిటి? నా చైతన్యమంతా ఎల్లల్లేని నా హోమ్‌సిక్‌నెస్ నుంచి పొంగిందే-

ఎప్పుడో ఏ కాలంలోనో ఎక్కడో కోల్పోయిన ఏదో అమూల్యమైన దాని ఛాయతోనూ, జ్ఞాపకంతోనూ, వెచ్చని కన్నీటి చారల చెంపలకు చేతులాన్చుకొని అపుడూ అపుడూ పలికిన ఉన్మత్త ప్రేలాపన నా కవిత్వం.

సూర్యోదాస్తమయాల్లో వానాకాలపు అరణ్యాల జీబురుగుహల్లో వేసవిమధ్యాహ్నపు నిర్వేదంలో వెన్నెల్లో ఏదో అస్పష్టస్వర్గంకోసం, చేజారిన సామ్రాజ్యం కోసం, బతుకంతా ఒక ప్రతీక్షగా, ప్రజ్వలిత హృదయంతో ఆ నా దేశానికి పోయేందుకై నిరీక్షిస్తూన్నప్పుడు అపుడూ అపుడూ నా నుంచి రేగిన పొగ నా కవిత్వం.

1983

# My Poetry

Not for people, not for critics' approval, not for name or fame, nor for any reason you might assume.

All my yearning, questions, philosophy, and desire spring forth from an ocean of homesickness.

Hands cupped in supplication, cheeks drenched in tears, remembering what I lost long ago-my poetry is the mumbled words in frenzy, of remembrance, of things past.

Smoke rising from a life of endless waiting, from a heart burning at dawn and dusk-in the dark caves of rain-drenched forests, in the silence of summer afternoons, in moonlit nights-for a vague paradise, for a lost continent: this is my poetry.

2025

# స్వప్నబద్ధ

శరీరానికి రెక్కలున్న పక్షికన్నా
హృదయానికి రెక్కలున్న పక్షి
ధన్యురాలు.

ఆకాశాన్ని కోసే కొంగలబారులు
ఎంత ఎగిరినా
తిరిగి తిరిగి గాలినృత్యాలు చేస్తున్నా
తీరం కనరాదు.

అది విశాల పంజరం.

కాని ఇరుకు పూచల్లో
గిజగిజలాడే యీ పక్షి
హృదయం అంచులమీంచి
ఊహా నూతన స్వర్గాల
సుందరోద్యానాల్లో ప్రవేశిస్తుంది.

మానససరోవరాన్ని విశ్వసించిన
మేల్మి రాజహంసగా
సౌందర్యాన్ని తన స్వప్నాల్లో మిలనమొనర్చి
తనే సౌందర్యమవుతుంది.

దిక్కులేని శూన్యపు నీడల్లేని ఎండలో
ఎగిరే పిట్టలకన్నా
తిండీ నీళ్ళూ ముట్టక
కలల్లో బతికే మైనగోరు నాకెంతో యిష్టం.

1982

## Dreambound

Fortunate is the bird
Whose wings are on her heart, not body.

Those cranes that cut across and glide endlessly,
yet can't reach the shore,
for the sky is but a larger cage.

But this bird that prevails against
The bars of her narrow cage
Roams a lovely garden
Through her heart, its doors open wide.

Like a swan faithful to Manasa lake
Fusing dreams into beauty,
She becomes beauty itself.

Beyond the birds that soar high
In the seamless void
This hungry bird that lives in dreams
I cherish most.

2025

## విఫలదగ్ధత్వం

రోజూ చూస్తున్నాను
అదే వేళకి
అదే మట్టి చెట్టువెనుక
పాతుకొన్న వూడల వొంకర్లమీంచి
ఒక అస్తమయం.

రోజూ చూస్తున్నాను.
అదే తాళవృక్ష పంక్తుల వెనుక
పర్వతశిఖరాల సందుల్లోంచి
ఒక ఉదయం.

ప్రతి ఒక్క రోజూ
కాంచనగంగా కెరటమై
విస్తృత సప్తవర్ణ శక్రధనువై
నా ప్రాణమై
మృత్యువై-

అలలు చిట్లి కాంతిపోగులెగుర్తున్నాయి
ఆకులమీద వర్ణచిత్రాలు
రూపొందుతున్నాయి
పొద్దు తిరుగుడు పూలు
దిశలు మారుతున్నాయి.

రోజూ చూస్తున్నాను.
అదే వేళల్లో
పక్షులు ఆకాశాన్ని మధురం చేస్తున్నాయి.

## Only smoke, Never flame

Everyday at the same hour
I watch behind that ancient banyan tree,
Over the curves of its aerial roots,
The sunset pouring gold.

Everyday I watch
Behind the rows of palmyrah trees,
Over the silhouette of the mountain range,
A dawn unfurling its wings.

Everyday, like a wave of  the golden Ganges,
Like the rainbow’s seven hues,
My life and my death flow between them-
Suspended in the space
between light and light.

The waves weave into gossamers of radiance,
Colourful patterns dance upon the leaves,
The sundial of the sunflower turns its face,
Hour by hour,
faithful to the flame.

Everyday I watch
The birds sweetening the sky,
Taking wing, giving song.

Alone I am- Away from light,
Like burning lac

నేను మాత్రం ఒంటరిగా
కాంతివలయానికి దూరంగా
వెలుగుచిమ్మని
జ్వలిత లాక్షాశకల ధూపంగా.

1983

consuming itself:
Only smoke,
Never flame.

2025

## నిరీక్షణ గురించి గీతం

బాట మలుపులో నుంచి శైశిర సౌరభం
మత్తుగా జీడిమామిడి పువ్వుల గాలి.

సాయంకాలం ధూళి రేగుతోన్న పొలాలమీద
వలలు విసుర్తో చీకటి.

కొంగలు గూళ్ళకి మళ్ళుతున్నాయి
బంజర్లలో ఆవులు నెమరేస్తున్నాయి
ఇళ్ళ అరుగుల మీద వీథిదీపాలు వెలుగుతున్నాయి,
అలిసిన బాటసారుల కోసం ఆతిథ్యగీతాలు వినిపిస్తున్నాయి.

కాలం ఏటినీటిమల్లే జారిపోతూండగా
నేను మటుకు ఒంటరిగా
వికసిత శోణపద్మం
రేకలు ముకుళితం కావడం చూస్తో-

హృదయాంబుజార్పణకై
ప్రతీ దినాంతం
నేను ఇలాగే నిరీక్షిస్తో-

1983

## Awaiting: A Poem

Near the bend in the road,
The fragrance of late autumn fills the air.

Cashew-nut trees in bloom spray a scent
Darkness casts her net wide open.

At dusk, on dusty fields.
In the marsh, cranes return.
In the meadows, cattle graze.
Houses glow with lamps,
Welcoming tired travelers with a song.

Time flows by like a stream.
Full-blown lotus petals in pink
Fold inward.

Every evening,
I wait here with my heart open.

2022

# A Poem Experienced

పాటకోసం ప్రతీక్షించి అలసిపోయాను. ఈ నదీతీరాన్న ఒక పనిదినాన్ని వృథాగా గడిపేసాను.

పాట ఏ దిశగా ఎగిరివస్తుందో తెలియదు. ఏ దూరగ్రామాల దేవాలయ ప్రాంగణాల పచ్చగన్నేరు పువ్వులో యీ పల్చని నీటిమీద కనరావడం చూసాను గాని- పాట మటుకు కనరాలేదు.

విపణివీథుల్లో చతుష్పథాల్లో సమావేశభవనాల్లో పారిశ్రామిక కేంద్రాల్లో నా మిత్రులు పనిలో ఉండిపోయారు. నేను మాత్రం ఏదో అంతర్నిహిత సంగీతం కోసం దిగంతాల్ని తడుముతో ఇక్కడ నిల్చిపోయాను.

పాట ఏ హంగామాతో ఎదురవుతుందో తెలియదు. ఏనాడో ఋషులు పాడిన సూక్తాలు మాత్రం ఉదాత్త అనుదాత్త స్వరాల్లో దేవాలయమంతటా మోగుతున్నాయి. నగరం తన దైనందిన పాఠం చదువుకొంటోంది బుద్ధిగా.

ఎవరికీ అక్కర్లేని ఒక సుకుమారి పాటకోసం యిలా యీ మిసమిసలాడే రావి ఆకుల లేత ఎండలో సోమరిగా ఒక్కణ్ణీ.

రేవులో పడవ కదిలింది. ఆవలి వొడ్డుకు చెందిన ఏదో జాతర కోసం కిక్కిరిసిన జనాల గోలతో- ఈవలి గట్టున ఒక్కణ్ణీ శేషప్రశ్నతో.

పాట నాకు ఎదురు కాలేదు, కాని తెలియని ఏదో అనుభవంతో గుండె బరువెక్కింది.

1983

## The Waiting Is Over

I wasted a working day here on the riverbank,
waiting for the song.
I didn't know from which direction
the song would waft.
Yellow flowers floated on the river from temples
on distant shores,
Yet, the melody remained unheard.

Friends were caught in their routines,
In meeting halls, workplaces, bazaars, and town squares.
I delve into all four directions
Standing here, exploring the music tuning inside me.

In what insignia the song appears, I'm not sure.
Ancient hymns resound in the temples around.
The town follows its daily lesson.

I sit under the morning sun, in the shade of the peepul,
Waiting for the sweet song that no one cares to hear.
The boat left the bank; people are going to a fair.
With my calling left unanswered, I stayed back.

I could not meet the song, yet something warm
surrounded me.

2022

## నిద్రిస్తున్న స్వప్నం

ఒకప్పుడు రుధిరం తాగిన
చాళుక్య యుగపు కత్తి
మ్యూజియం షోకేసులో నిర్నిమిత్తంగా నిద్రిస్తో-

ఇరవయ్యేళ్ళ వసంతలక్ష్మి
ఇంకా దాగుడుమూతలాడుతోంది నాతో-

విప్లవవీరులు
అడపాతడపా కలుస్తోనే వున్నారు
ఏవేవో చెయ్యాలంటో-

విశ్రాంతి దినాలు పనిదినాలుగానూ
పనిదినాలు ఇబ్బందికరంగానూ
జీవితమే అసౌకర్యంగా-

నీ కోపావేశాలు అప్పటిలానే వున్నాయా
చిన్నప్పటిలా
అని ఉత్తరాలు రాస్తో పాతమిత్రులు.

నేను చచ్చిపోయాననుకునేవాణ్ణి
కాదు, నేను పురావస్తువునైపోయి
నిశ్చింతగా నిద్రిస్తున్నాను.

రోజూ నా సైకిల్ మీద
ఒక అపురూప స్వప్నం
ఊగుతో; తూగుతో; జోగుతో.

1983

# Dreams Dormant

A Chalukyan sword,
once fierce, blood-stained,
now sleeps inside the museum case.

Damsel Spring plays hide and seek
with me for the twentieth time.

Now and then, rebellious youth
knocks upon my door,
with grand plans to change the world.

Vacations have become working days,
and workdays morph into grinding routines.

Do you still hold the same rage and fire?
Old friends keep writing letters to me.

I thought I was dead;
instead, I became an antique.

On my bike,
a singular dream rides each day-
swaying, swinging, snoozing.

2022

# నిర్వికల్ప సంగీతం

ఈ లేతవీణమీద ఎప్పుడు ఏ రాగాన్ని శృతి చెయ్యాలో నీకు తెలుసు. నీ అగాధమైన అంతరంగంలోని ఏ సంకల్పమో గొప్ప గీతంగా యీ లోకమంతటా మోగుతుంది. తన తీక్ష్ణమైన సునిశితత్వానికి తానే కదిలి ఒణికిపోయి నీ సంగీతం బేలగా నిన్ను చూస్తుంది. అప్రత్యాశితంగా దయ ఒలికే నీ కళ్ళు ఎటో చూస్తుంటాయి. నీ సంగీత జీవనార్తి నీ నిశ్శబ్దాన్ని తాకి నీ చుట్టూ విఫలంగా పర్చుకొంటుంది.

ఒళ్ళెరగని ఆవేశం నుంచి హఠాత్తుగా ఉలికిపడినప్పుడు కన్నీటిజాలు తప్ప మరేమీ మిగలదు. ఏ దూర మలయాదేశాల రబ్బరు కాండాలో పాలు ఒలికిస్తాయి. వెనకా ముందూ తెలియని కారణాల నిష్ప్రయోజనం మధ్య కన్నీరు నీ నైవేద్యంగా పేరుకుంటుంది.

నేను హఠాత్తుగా నీ నుంచి వేరయి నిన్ను ప్రశ్నిస్తాను. అర్థరాత్రి వాన తుంపరలో నదీతీరాన జీవితపు నిరర్థకత్వం బోధపడినప్పుడు నా కన్నీటి సంపద విలువ నన్ను ధైర్యంగా నిలుపుతుంది. ఒక్కణ్ణీ నా గది తలుపులు తెర్చుకున్నప్పుడు నిశ్చలచిత్రంలాంటి ఆ గది మానససరోవరంలా చేరదీస్తుంది. హాయైన హిమాలయ పవనంలా నా పైన నేనే ఆనందంగా సుగంధం వర్షించుకుంటాను.

నీ దివ్యహస్తాల్లో యీ లేతవీణ వొద్దిగ్గా అలానే. శబ్దం నిశ్శబ్దమై, నీ సంగీతం నీలోకే ప్రవహిస్తుంది. అలసిన నా కన్రెప్పలపైన ఒక సుకుమార వేదనానుభూతి నందివర్ధనం పువ్వులా నిలుస్తుంది.

1983

## Music Without Shadows

On this delicate veena you know how to play.
From the depths of your soul, you tune your song.
Your music, moved by its own sharpness, gazes at you fervently.You look into the distance with unasked kindness. In your silence, the angst of your music splashes around you.

Nothing remains but tears when I awaken from the emotional trance. On distant islands, rubber trees yield milk- even in the hollowness of ill-founded causes, tears become an offering.

Suddenly, I separate from you and question you.
At midnight, along the banks of the river, I realize how empty my life has become. Only my tears remain by my side. As I enter my room, it greets me like a still-life painting of a mythical lake. I breathe in the memory of joy like a gentle Himalayan breeze.

The veena lies tenderly in your divine arms.
As the music flows back into you, sound turns into silence. Unheard melodies wash over my tired eyelids like temple flowers drenched in dew.

2025

## అజంతాగారు నా కవిత చదివినప్పుడు

ఒక నిర్ధూమ సజీవాగ్నిశైలహస్తాల్లో
నా కవిత్వాన్నుంచి బెరుగ్గా ఎదుట నిల్చున్నాను.

చిన్ని గడ్డిపోచ
వసంతస్పర్శ తననెట్లా తలమున్కలు చేసిందీ
వచ్చీరాని భాషలో చెప్తే ఎవరికర్థమవుతుంది
ఒక్క దండకారణ్య సాలవృక్ష సమూహాలకు తప్ప.

కవిత్వాన్ని
ఇవ్వగలిగితే అమృత హృదయులకియ్యి
లేదా అగ్నికెరచెయ్యి.

అనార్ద్రప్రపంచం పరిహసించేవేళ
అజంతభాషా సాదృశమయిన వైశ్వానరకీలల ఔత్సుక్యమే
నీ కవిత్వపు అసలైన గమ్యం.

నిజానికి ఒకింత అందమైన మాట పలకాలన్నా
విశిష్టానుభవ నికషం పైన గణన తేరిన
మహా జీవితం నీ ఎదట ఉండాలి.

ఆయన నా కవిత్వాన్ని ప్రశంసించాడు.
నేనాయన
జీవితం ఎదుట కైమోడ్చాను.

1983

## When Poet Ajanta[1] Read My Poem

I placed my poem in the hands of a burning volcano
and stood hesitantly.

Like a blade of grass eager to share
how the spring has overwhelmed it-
who else could understand
but the mountainous forests of the Eastern Ghats?

If you like to read out your poetry,
find someone with a great heart or consign it to fire.

When the world is not ripe enough,
the fiery vowels are your only solace.

I realized something for a lifetime:
to reflect even a beautiful little thing,
you need a translucent heart on the other side.

He nodded over my poem
and I fell flat before him.

2018

## సంశయగ్రస్త గీతం

I can understand the hesitation of my generation.. It is the thousand forgetting of the dream dreamt a thousand times and forgotten a thousand times

Franz Kafka, Investigations of a Dog

భలే, ఎంతకాలమయినా ఇలా,
కాని యీ ప్రవాహం తీరాన ఇలానే

స్పష్టంగా తెలుస్తోంది
అది అంచూ అవధీ లేని మహాప్రవాహమని

ఆనందపు సురాస్వాదనతో
మత్తెక్కిన గానాబజానా తండాలు

అర్ధరాత్రి శిబిరాల మధ్య
నెగళ్ళ చుట్టూ నృత్యాలు

నా ఒంటరి కలల్ని కుదుపుతూ

లోతు తెలుస్తూంది
జీవితంలో సూనృతం గోచరిస్తూంది

కాని లోతుల్లోకి దూకనూ లేక
ప్రవాహంలో పడి కొట్టుకుపోనూ లేక

ఈ ఒడ్డున యీ ఇరుకున ఈ సంశయాన
నా తండ్రీ, ఇంకెలా?

1983

# On the Shore of Doubt

I can understand the hesitation of my generation.. It is the thousand forgetting of the dream dreamt a thousand times and forgotten a thousand times

Franz Kafka, Investigations of a Dog

Well! No matter how long it may go on like this,
But on the shore of this current, just like this

It's now becoming clear
That this great flow has no edge, no shore.

Intoxicated by joy
The music and revelry,
Dancers around the fires
In midnight camps

Stirring my lonely dreams

Depth unfolds
Truth awakens

Yet neither diving in nor drifting wide
Nor swept away by the tide

On this shore, trapped tight in doubt
My boy, what to do?

2025

## వెళ్ళిపోతున్న వరదల్ని వెనక్కి లాగాలని. ..

వెళ్ళిపోతున్న వరదల్ని వెనక్కి లాగాలని
ఎందులో ఇంకా యీ వెర్రికోర్కె నాకు.

వరదలు ప్రవహించిపోయిన
జేగురురంగు పంటపొలాల్లో
సాయంసంధ్య వుసురుమని కూలబడే వేళ
మలినపక్షాల కొంగలు మిడతల్ని వేటాడే చోట-

పొర్లిపోయిన బీభత్సపు బాధాపరిష్వంగ సుఖాన్ని
పదేపదే స్మరించుకొంటో
దాటిపోతున్న వరదల్ని వెనక్కి లాగాలని
ఎందుకో ఇంకా ఈ పాడుకోర్కె నాకు.

నిర్మల శరదాకాశం కింద
రెల్లుబయళ్ళని మెత్తగా తాకుతో
సెలయేళ్ళు ప్రవహించాలని కలలుగన్న నాపై-

వరదలు వరదలు వరదలు

అప్పటికీ
నిలవనీయకుండా కుదిపే యీ మురికి వరదల్ని
వెనక్కి లాగాలని కావిలించుకోవాలని
ఎందుకో యింకా అర్థం లేకుండా నాకు!

1983

## Why This Longing

To pull back the floods sweeping away-
Why do I still harbor this foolish desire?

In the fields turned rusty-brown
where the floods have swept through
when the evening twilight swoons
beside the mud-brown herons pecking for insects

Remembering again and again
the pleasure of embracing pain-
that terrible overflow
that swept away everything-

On me who dreamt
gentle streams would flow
softly caressing the wild cane groves
beneath the moonlit autumn sky-

floods, floods, floods

Yet, why this longing
I can't understand-
to pull back these filthy floods
that ravage me!

2025

## అగ్ని ప్రవేశం

అందమైన ప్రతి ఒక్క అనుభవమూ మృత్యువే, అయితేనేం,
అందమైన మృత్యువు.

నిరర్థకమైన శూన్యపు తిమ్మిరిలో నివురులో కాల్చిన కర్రపెండలం
దుంపల్లాగు రోజులు గడిచే జీవితం మృత్యువుకన్నా దారుణం.

ఏ జ్వాలలో ప్రొటోప్లాజం, క్రొమొజోములు రక్తనాళ్ళాల్లోని ఉధృతం
హృదయకంపనా సున్నిత రహస్య చర్మం వొణికే గిలిగింతలు
ఒక్కపట్టున చెలరేగి నా స్పృహని అడివిమృగాలయి చీల్చుకు
తింటాయో ఆ దుర్మరణం నాకూ అత్యంత ప్రియమైన
జీవితవిధానం.

1983

# The Flame I Crave

Every beautiful experience is death itself;
so what? A beautiful death.

Days drag like tapioca stumps,
charring in dying embers,
in the numb void of nameless angst-
more dreadful than death.

In which flame do my flesh and gushing blood,
the pulsing heart and soothing touch,
gentle thrills rage like wild beasts,
ripping me to shreds-
that savage death, the life I aspire to most.

2025

## అనలం, అమృతం

కావటానికి నా స్వప్నాలు ఉదయపు మంచులో రాలిన పారిజాతాలే, అయితేనేం,
వాటికి చురకత్తుల కాపలా తప్పనిసరి.

నిజానికి ఎవరు ఒకచేత కృపాణజ్వాలనీ, మరొక చేత పారిజాత సుగంధ పూర తుషారబిందునీ ఏకకాలాన ధరించగలరో వారే జీవితాన్ని జీవిస్తారు.

1983

## Fire and Nectar

True, my dreams are the Parijata blossoms
drenched in morning dew;
Yet, they need the shield of blades of duty.

In truth, those who hold the sword of duty
in one hand
And the fragrant drops of dew in the other
Live life to the fullest.

2025

# సంధ్యావందనం

సిందూరవర్ణ పక్షాల్తో సంజపిట్ట నిశ్శబ్దంగా నా బల్లమీద వాల్తుంది. గాజు బరువులోంచి రంగురంగుల గీతాలు వలయాలై నా కాగితాలపై ప్రజ్వరిల్లుతూ ఉంటాయి. కాగితాల కట్టలు కుడి ఎడమ స్థానాల్లో చిన్ని చిన్ని జెండాలు తగిలించుకుని నన్ను బలమైన స్తంభానికి కట్టి పడేసిన మోకు చుట్టూ యీగల్లా ముసురుతుంటాయి. నెమరుమేస్తూ, అందమైన తోకతో యీగల్ని తోలుతూ, దివ్యత్వాన్ని అందుకోవాలని పరితపిస్తాను.

ఇలాంటి వేళల్లో ఒక శాలువా అయి ఆ కాంతి నా చుట్టూ తనని తాను కప్పు-కొంటుంది. నేను శాలువా పూలు పరీక్ష చేస్తూ కాశ్మీర్ లోయల్లో దేవదారు వృక్షాల వెన్నెల నీడల్ని గీస్తూ వుంటాను. నా బంధాలు అపుడపుడు బిగుస్తూ నన్ను నీడల్లోకి లాగుతుంటాయి. లోయల్లోకి జారుతూ అంచులమీది కాంతి-రేఖల్ని ఒదల్లేక దుఃఖిస్తుంటాను.

గాజు అద్దాల పగుళ్ళవెనగ్గా ఆకుపచ్చని కదలికలు రెపరెపలాడుతుంటాయి. సంధ్యా-విహంగపు రాలిన రెక్కలు తళతళలాడుతుంటాయి. నా పై వాడికేక నా ముఖాన్ని యీవలివైపుకు తిప్పుతుంది. మౌనంగా వాడి అధికార స్వరానికి తలొంచుతాను. ఇక అప్పుడు నా శరీరం పైన రాగిరంగు కాంతి ముద్దలుగా జారడం కనిపిస్తుంది.

నన్ను బరువైన తరంగాల్తో పీడించే సంధ్యకి మౌనంగా వందనమిస్తాను. ఏమిటా పరధ్యానమని వాడు నన్ను కసురుకుంటాడు.

1983

## Sandhyavandanam[2]

An orange-feathered bird of twilight
lands on my table.
Colourful circles crisscross the paperweight,
shining on paper.
Office files with bookmarks
swarm like flies around cattle.
I ruminate, drive flies away,
long for that elusive divinity.

At times like this, light wraps me like a shawl.
I stroke the wool and draw up
moonlit shadows of deodar trees
in a Himalayan valley.
My attachments tighten, pull me
into those shadows.
Sliding down slopes, I weep-
unable to hold the rays of sunlight hanging there.

Behind glass doors, green movements flutter.
The evening bird sheds glistening feathers.
My boss shouts. I turn.
Silently, I bow to his authority.
Coppery light descends.

I hymn the twilight that pulls my heart.
The boss-fellow calls it negligence.

2025

# తురీయం

స్పష్టంగా ఏదో ఒకదాని గూర్చి
ప్రకటించాలని
ప్రతి ఉదయం నిశ్చయిస్తాను.

నారింజపువ్వుల పొగమంచు
వెన్నెల్లో మామిడిపూతల సంధ్య
స్వప్నాల్లో ఆకుల రెపరెపలు
వింతవింత త్రికోణాల పలుముఖాలు-

అంతా అస్పష్టం, పిమ్మట నిశ్శబ్దం.

దేని గురించీ ఏమీ చెప్పలేని
ఏదీ ప్రకటించలేని
నిరామయస్థితిలో
చీకటిపడేసరికి మెలకువ ఉదయిస్తుంది.

అంతా అగమ్యం.

1984

## Beyond North

Every day I wake up
Intending to say
Something definite and clear.

Orange flowers drenched in dew,
Moonlit dusk soaked in
Mango groves fragrant-
Leaves rustling through dreams,
Faces, triangular, blurred.

Nothing definite, nothing clear.
Silence.

In this ennui
Where edges fade
Words refuse their form-
Darkness dawns.

The compass spins. No north.

2025

## బలిరక్కసిపూవు

దేన్ని కేంద్రంగా
నా బాధాభావధోరణులు
స్వయంగా వలపన్నుకొని
ఇరుక్కొంటాయోగాని
ఒఠి ముళ్ళకంపగా
మటుకే కానవస్తున్నానట నేను.

తెలియరాని ఆ కేంద్రం
వేళ్ళుదన్నిన నేలస్వభావమేమోగాని
పనికిరాని మొక్కనని
తొలగిపోతున్నారట యీ
లోకపు ప్రజలు.

నా లోపలి రసాయనాలు
ప్రపంచానికై మథనపడి
నా కన్నుల్లో వర్షించే సుకుమార కారుణ్యం
ఒక వ్యథానుభవ పుష్పం.

కాని యీ జనులందరికీ
ఒట్టి ముళ్ళతీగెకి పూసిన పువ్వు
పచ్చబడ్డ వాళ్ళ కళ్ళల్లో
వొందలు వేలు బలిరక్కసి పూలు.

1984

# Argemone mexicana[3]

Unsure of the center
Around which
My feelings of pain
Wrap themselves;
I'm perceived as a thorny vine.

These worldly folk cast me aside,
Seeing me as nothing but useless.

Yet the elixirs within me swell for the world;
My eyes rain a subtle warmth
That unfurls a flower,
Rising from the depths of despair.

But to these people, everyone and all,
I'm still a flower on a thorny vine.
Wherever falls their sickly gaze now,
Prickly flowers bloom, tens of thousands.

2025

## గృహోన్ముఖంగా

ఎప్పటిదో ఒక జ్ఞాపకం
పసుపురేకల తెల్లగన్నేరు పువ్వుల్నేరుకుని
తెగ పరవశించిన జ్ఞాపకం.

ఇప్పుడు
ఆ జ్ఞాపకాన్నే పాడనా? లేక
అగోచర భవిష్యయుగాల గూర్చి పాడనా?

1984

# Homeward Bound

A memory from another time
A memory of gathering yellow-white oleanders
and getting enraptured.

Now, should I sing that memory? Or
Should I sing of unseen times ahead?

2025

## కవికోకిల

దుఖ్ఖాన్ని పాడేందుకు నాకెలామటి అభ్యంతరమూ లేదు
కానయితే, అది నాకు వీలుకాని పని.

సాశ్రునయనాల్తో నా ఎదట ప్రపంచమనే పసిపాప నిల్చినపుడు
ఎలా ప్రయత్నించీ ఆ చిన్నారి కనుల నుంచి అశ్రువులు చెరిపేదా
అనే యోచిస్తాను, కానీ
అదే అదనుగా నా గళం సవరించి కచేరీ సాగించలేను.

ఇక ఆనంద సమయాల్లో అంటావా?
అప్పుడు నా పాట నా ప్రమేయం లేకుండానే గొంతు
తెరుచుకుంటుంది.

గొంతు విప్పిన గానపరాగం ఈ మానవారణ్యమంతటా
విస్తరిస్తుంది, నా నిమిత్తం లేకనే.

ఇదీ నా స్వభావం, పక్షులదీ ఇదే, ఏమంటే
వసంతంలో వెర్రిగా రాగాలు పోయే కోయిలలు
శిశిరంలో పాటలు పాడిన దాఖల్లాల్లేవు.

1984

## The Poet-Nightingale

I’m not against singing of sorrow,
But that’s something beyond me.

When the world–a tearful child–stands before me,
I think only: how can I wipe away those tears?
I can’t clear my throat and hold a concert at once.

You ask about times of joy?
Then the pollen of my song breaks free and spreads
Across this human forest, without my doing.

This is my nature, the nature of birds-
The cuckoos that pour their melodies madly in spring,
Practice no songs in winter.

2025

## కఠోపనిషత్

మృత్యువంటే ఏమిటి

నిద్రపోతున్న కళేబరం తల చెంతన దీపం
చుట్టూ జనాల మూల్గులు
ఒక పసిపాప అర్థంకాని నేత్రాల్లో
కదలాడే తెలిసీ తెలియని కలయిక

మృత్యువు అమృతం.

~

కొమ్మలోనుంచి
కాంతివంతమైన చిగురు తెరుచుకున్నట్లు
దేహంలోంచి
ఆత్మ వికసించడం జీవితం.

~

చెలరేగే ఉధృతాల మధ్య
విప్పారే మృదువాక్యాలు
ఎవరివని? ఎవరికని?

1984

# Kathopanishad

What is death?

A lamp beside the head of a dead body
Around it, people moaning
In the unperceiving eyes of a child
A hazy unknown feeling stirs

Death is immortal.

~

As a bright tender shoot
breaks open from the bough,
the soul blooming from the body-
that is life.

~

Gentle words blooming
amid raging turbulence-
from whom, for whom?

2025

## మా కవిత్వం

ఇవాళే చూస్తున్నాను
నిత్యం నడిచే బాటలో నిజమైన బాటని.
ఇవాళే వింటున్నాను
రద్దీలో రణగొణధ్వని మధ్య రహదారి విన్పించే అసలైన పాటని.

బాటని అభిషేకిస్తున్న వృక్షాల వసంతాన్ని, ఇరుపక్కలా
గృహాల ఉత్సాహాన్ని, కొన్ని రాత్రుల్లో బాట దిద్దుకొనే
వెన్నెల ముగ్గుల్ని.

ఇవాళే దర్శిస్తున్నాను
చిరపరిచిత పథ నిజసౌందర్యాన్ని ఇంత ఎత్తున నిల్చొని.

కొంత ధూళి, విస్తారంగా జడత్వం
ఒకింత కదలిక, ఎక్కువగా అలవాటు
తొందరతొందరగా దాటిపోవడం, ఇది మా జీవితపథం.

హఠాత్తుగా అరుదుగా
ఎవరో చూస్తారు ఇందులో అందాన్ని
ఎంతో ఔన్నత్యంలో నిల్చి.

వేసవి దుమారాలు చెలరేగే ఈ పురాతనమైన బాటమీద
ఆషాఢమేఘం వంగి వర్షించినప్పుడు పొరలే నవ పృథ్వీగంధం
మా మధ్య  అపుడూ అపుడూ మొగ్గ తొడిగే కవిత్వం.

1984

## Only Today

Only today do I see the true path within the path
I walk each day.
Only today do I hear
The real song the street sings amid its clamor.

Spring trees anointing the path,
the warmth of homes on both sides,
moonlight drawing silver patterns-
only today do I see them all.

Some dust. Wide inertia. A little motion.
Mostly habit, rushing past-this is how we live.

But suddenly, rarely, someone stands at a great height-
wakes to the beauty here.

Only today do I see from this height,
a new path in the path-familiar.

When monsoon clouds hang low
                                        on this time-worn path
where summer rains sweep soft,
the earth exhales its ancient scent-
that's how poetry
blooms among us now and then.

2025

## నేను కవిత్వం రాయలేని కవిని

అన్ని శిఖరాల్ని ఒదిలి
దుర్భేద్య దుర్గంలాంటి వల్మీకం లోపలకి చొచ్చుకుపోవటమొక్కటే
గత్యంతరం అయినవాణ్ణి.

సగం సగం చొరబడ్డ వెనుక
ఎందుకిలా మహతిని మోగిస్తో వూగిస్తారు?
ఏది ఋజువో, ఏది నిజమో
నన్నెందుకు ప్రశ్నిస్తారు?

కావచ్చు, స్వతహా వేటగాణ్ణి
కనుకనే దెబ్బతిన్న కపోతం బాధ నాకెరుక.

కాని ఇపుడెవర్నీ శపించలేను
నా విషాదం నుండి ఏ ఇతిహాసమూ జనించదు.
నా నుంచి నేను తొలగించబడ్డాను.

కావటానికి జీవితాన్ని ఎంతో ప్రేమించినవాణ్ణే
అయితేనేం, దుర్నిరోధ పలాయనం.

ఈ వల్మీకం నాకు కవచం,
కావ్యారంభ సమాధి కాదు.
నేను అభిశప్త మానవుణ్ణి,
కవిని కాను.

(కె.కె. హెబ్బర్ చిత్రం *The Birth of Poetry* ని గుర్తు చేసుకుంటూ)

1984

# I'm a Poet, But I can't Compose

Leaving all the mountain peaks behind,
I chose an anthill to burrow into.

Halfway sloughed within its confines,
why do you call upon the muses?
Why do you question me
What is straight and what is right?

As a hunter,
I feel the pain of an injured bird.
But I can no longer curse anyone,
nor will my sorrow become an epic tale.
I'm rooted out of myself.

Having loved this life to the brim,
Yet,  what?
An escape that's hard to halt.

This anthill is my armor,
not the tranquil realm of poetic thought.
I am a cursed man,
not a poet.

*(After K.K. Hebbar's painting*[4] *The Birth of Poetry)*

2022

## అన్వేషణ గురించి గీతం

అభ్యర్థించుకోగలను
అంతే, అంతకు మించి ఏమివ్వగలను?

కదుల్తున్న శిబిరాల్లో
అనిశ్చిత సంబంధాల వలయాల్లో
తారసపడి తప్పుకుపోతున్న
అపరిచిత ముఖంలో
ఎక్కడో ఒక ఆధారం.

ఒక్కణ్ణీ నాకెదుట పడినప్పుడు
ప్రశ్నించుకుంటాను
నిన్ను నువ్వు గుర్తుంచుకోవడానికి
అంత ప్రయాస ఎందుకని.

ఒక చిగురు ఆధారంగా
ప్రతి ఒక్కసారీ వసంతాన్ని ఊహించలేం.
ఊహలు ప్రపంచ పరిభాషలో
దురూహలై తరిమివేయబడతాయి.

కాని యథార్థానికి
వసంతాన్ని గుర్తించడానికి
ఎప్పటికయినా చిగురే ఆధారం.

1984

## A Leaf Away

I could only ask:
What more could I give?

Among the ever-shifting circles,
Among uncertain relationships,
An unfamiliar face appears, then fades-
Leaving only a hint behind.

Every time I see myself,
I wonder:
Why do I struggle so much
In search of myself?

We may not expect spring every time
From the sheen of a single shoot.
In the world's language, imagination
Grows obscure-cast aside.

Yet, an offshoot whispers: do not stray-
Spring is only a tender leaf away.

2022

## స్వప్నావిష్ట తంద్రాలసత

ఆద్యంతమూ తిమిరావృతం,
అయినా నడక తప్పదు.
కాని హఠాత్తుగా ఒక్కసారి వెల్తురు
ఏమిటి ప్రయోజనం?
అవును, ఏమిటి?

కార్మొయిళ్ళ మధ్య ఒక మెరుపు
తుపాను అంచున ప్రణయయాత్ర
ఏమిటి హామీ?
అనంతర ప్రయాణం ఎలా?

పోలికలు లేవు, కొలతలు లేవు
అనుభవం బోధపడేలోగా కాలం విసురుకుపోతుంది
చెదిరిన కలకు గుర్తుపు మిగలవు.

ఒక ప్రవక్త నిశ్శబ్దంగా ఇంటివాకిట నిల్చి
మౌనంగా భిక్ష యాచిస్తాడు.
అతని నేత్రాల్లో వర్షిస్తోన్న శాంతిని
శూన్యమని భ్రమిసి
అవిశ్వాసంతో తప్పుకుపోతాం.

బాల్యకాలాన ఒక నడివేసవి మధ్యాహ్నాన
సేదదీర్చిన ప్రశాంత తరుచ్ఛాయ.
ఏళ్ళు గడిచినా ఆ స్మృతి కొరతబోదు.

ఇక నా గేదెనెక్కి తామరతూళ్ళు తీస్తో
చెరువుల అంచుల్లో సవారీలు చేస్తాను.

# A Languid Dream

Despite the darkness,
You need to move on.
A bright burst of light appears suddenly.
For what purpose?
Yes, what does it mean?

Lightning flashing amid dark clouds.
Love's journey at the storm's edge-
What comes next?
What is the promise?

Compare and contrast no more.
Before you savour the experience,
Time sweeps it away.
Dreams vanish without a trace.

A prophet arrives in your courtyard
And asks for alms.
We misread his peaceful eyes as empty, and
Step back, disillusioned.

The cool shade of a midsummer afternoon.
A childhood memory that never fades.

Now,
I ride my buffalo by the lake
Picking up water lilies.

అల్లుకుంటున్న తెరలమీద అద్దకపు లతలు.
ఒక పలచని కునికిపాటులో తొణికిన ఒక కల.
అంతే, ఇంక ఏమీ లేదు.
జీవించినంతమటుకు చాలు.

1984

Floral designs decorate the curtain spreads.
A faint quiver in a nap's dream.
I think that’s all.
It’s enough to last a lifetime.

2022

## జీవించడం ఒక లీల

వానాకాలపు పల్చని నీడల్లో ఎగిరే తూనీగల స్వేచ్ఛా ప్రపంచంలోకి నాకూ ఆహ్వానం వచ్చింది.

హోరుపెడుతూన్న యీ జీవనసాగరం ఎదుట కళ్ళు తిరిగేటట్లు ఇలా ఎంతసేపని చూస్తో?

అర్థరాత్రి పల్చని సెలయేటి అద్దంలో బృహత్తారకల గగనం ప్రతిఫలించే దృశ్యాన్ని ఎంతకాలమయినా చూడగలను. ఆ పైన, మంచుతెరల వెనక సింగారించుకునే ఉషాకుమారికి నాలుగు దిక్కులూ తెరచి ఆనంద గీతికల్తో స్వాగతిస్తాను.

జీవించడం ఇక్కడ నిత్యకల్యాణం, పచ్చతోరణం.

వెళ్ళిపోతున్న మిత్రులు, బృందాల్లో శ్రుతి కలుపుతున్న కొత్త గళాలు, పసిపాపల కేరింతలు, రాలిపోతున్న తారలు- యీ వెలుగునీడల రసరమ్య రూపకాన్ని యిష్టంగా నేత్రమందిరంలో ఆవిష్కరించుకుంటాను.

దారీ తెన్నూ తెలియకుండా తుపాను ప్రపంచాన్ని వూగిస్తోన్నవేళ తడిసిన చంద్రకాంతాల పరిమళాల్ని నమ్ముకొని ఏ సహృదయ సన్నిధిలోనో కాలం దేశం లేకుండా నిల్చిపోతాను.

ఎక్కడైనా ఎప్పుడైనా నాకు జీవించడం ఒక రహస్యలీల, రసమయ ఖేల.

1984

# The Joy of Living

I am welcomed into the world of dragonflies dancing in joy. A day of rain and sunshine, reveling in freedom.

Life's turbulent waves: how long must I gaze upon them? Instead, I'd lose myself in reflections of starlit sky shimmering in the hillside stream.

When night passes, I'll part the mist and open all doors to rosy dawn.

Every day is celebration here.

Friends departing, voices joining, children frolicking, stars falling-this play of light and shadow captivates me always.

Even as storm rages, I trust a shower of evening flowers will lift me to a presence I deeply cherish.

To me, living is colorful play and magical symphony. Anytime, anywhere.

2022

## మోహనదాస్ కరంచంద్ గాంధీ

ఆయన
ఆవుల్నీ, అస్పృశ్యుల్నీ, ఆడవాళ్ళనీ ఆరాధించాడు.
ఈ లోకంలో వాళ్ళ వేదన స్థాయికి తనూ చేరాలని
జీవితమంతా మథనపడ్డాడు.

ఏం లోకం ఇది?
కసాయి కబేళాలూ, కంచికచర్లలూ, కిరొసిన్ పోసి కాల్చెయ్యడాలూ.

అయినా, సగం సగం కాలిన చమురుకంపు శవాలూ,
పాపక్రిముల్తో కుళ్ళిన రోగగ్రస్త దేహాలూ,
జీవగంగ నైర్మల్యాన్ని కలుషితం చెయ్యగలవా?

విడిచిన బాణాలు నెత్తురు చిందిస్తే,
విడిచిన కన్నీళ్ళు కొత్త నెత్తురు పోస్తాయి.

నశింపులేని అశ్రునైర్మల్యమే సత్యమయితే
నిశ్చయంగా ఆయన ఈశ్వరుణ్ణి చూసినవాడే.

1984

## Mohandas K Gandhi

The meek, the outcast, and the women
captured his attention.
And all his life,
He longed to meet their suffering.

Rape, lynching, slaughter-
the world bleeds on.

Do half-charred corpses and sickness unto death
Pollute the Ganges of life?

When released, arrows shed blood.
When relieved, tears restore life.

If prayerful tears are a reflection of truth,
He must have seen God.

2022

## **పుట్టినరోజు గీతాలు,** 1985

ఆకులు రాలిన అరణ్యంలోకి
కోకిల ప్రవేశించే కాలంలో
నను కన్నాది మా అమ్మ
ఆమెకు నా అనేక నమస్కారాలు.

హిమాలయం లాంటి మా అమ్మ, గంగా
ప్రవహం లాంటి నన్ను కన్నాది,
ఓహో, ఈ ప్రవాహం జీవన
సంగమానికై ఉన్ముఖమవుతున్నాది.

మార్మిక రీతిలో మా అమ్మ, ఒక
అపూర్వచిత్రం సృజియించింది
ఇదేమిటీ చిత్రం, చిత్రం! అను
క్షణం విశాలతరమవుతున్నది.

1985

## A Birthday Hymn

Into the forest of fallen leaves,
When the cuckoo comes with a song,
My mother brought me to this world;
To her, my salutations, countless.

A towering Himalaya herself,
My mother bore me, her Ganges,
Oh! This river unwinds its course
To the confluence of existence.

In a sublime way, my mother
Has created something new.
What a wonder! This creation!
Ever expanding, moment by moment.

2005

## సంగీతా ఘోష్

సాయంసంధ్యా రశ్మి కారిడార్‌లో పరుచుకున్నప్పుడు థియేటర్లో
తొక్కిసలాడుతున్న మనుషుల మధ్యనుంచి పవిత్ర ప్రవచనంలా
కన్పించావు.
జరుగుతున్న నాటకమేమిటో ఎరిగినదానిమల్లే మెత్తగా చిరునవ్వావు.

ఒక రాత్రి
కలలో, ఎవరో అమ్మాయి, గుహ్యమైన కాంతులపైని పారదర్శకపు
పొరలు కప్పి ఎత్తుగా ఉబ్బిన ఊంబుతో-
వెగటు పుట్టింది.

రహస్యంగా ఏదో గీరి గీరి మెత్తని గుబులు పుట్టించింది, ఇంతలో
వెంట్రుకల మధ్య నుంచి నీతివాక్యాల బంకని అంటించి
అదృశ్యమైంది.

నా పురాతన గ్రామంలో
సామూహిక బృందగానాల మధ్య నిగనిగలాడే అవయవాల
దొంతర్లమీంచి ప్రతి దేహాన్నీ తట్టి తట్టి చేరాల్సిన ద్వారం
దగ్గరికి చేరే సరికి 'నా తండ్రీ' అంటో నువ్వు.

డప్పులహోరుమధ్య, రెపరెపలాడుతున్న ప్రభల నీడల్లో పూనకంతో
ఊగిపోయిన నీ ఒళ్ళు, ఎర్రబడ్డ నేత్రాలు, విరబోసుకున్న శిరోజాలు
నేనేమిటో నాకన్నా నీకే బాగా తెలుసని అప్పుడే నమ్మాను.

ఏళ్ళ
తరబడి రాస్తూ ఒచ్చిన ఉత్తరాలకి, ఆక్రందనకి నీ వెడ్డింగ్ కార్డ్
జవాబుగా పంపావు. అది ఎవరికి అందాలో వాడి కళేబరాన్ని
ఏ తెలియని తీరంలోనో జాలర్లు ఒడ్డుకి లాగుతున్నారు.

## Sangita Ghosh[5]

As evening sunlight flooded the theatre corridors,
You emerged, a sacred song amid the throng,
And smiled as if you knew the entire play.

One night, I dreamed of a girl, her womb
Veiling mysterious light in transparent layers.
It was loathing.

Scratching somewhere secret, she evoked a soft pain,
Then rubbed the sticky morals that oozed from her hair
And disappeared.

In my ancient village, choral chants continued
After toppling a row of shining limbs,
When I reached the door meant for me,
You took me into your arms and held me.

Wild drum-beats, your possessed body,
Chanting in air, reddened eyes, loosened tresses-
You know me better than I know myself.

You sent me your wedding card
In response to the letters
I've been writing for years.

The one it addressed, now a corpse,
Is dragged by fishermen on unknown shores.

పమిట సవరించుకుంటో, బాలుస్ట్రేడ్లని ఆనుకొని
నీ ఇంటికి రావద్దా అని అడుగుతావా? ప్రతి రాత్రీ నా గదిలో
రవికెనీ చీరెనీ వూడదీసి నేను పట్టుకు ఏడుస్తున్నది ఎవర్నని?

ఇంత జరిగినా ద్వేషధూళి
ఆవరిస్తున్న నా ప్రేమపుష్పాన్ని కళ్ళకద్దుకుకొని, నా కాన్కల్ని నాకు
తిరిగి ఇచ్చేస్తూ, సద్గురువును వెతుక్కొమ్మని చెప్పి, విగ్రహారాధన
మంచిది కాదని వినమ్రంగా తప్పుకుంటావు.

నువ్వు నా జీవితానికి ప్రవక్తవో తెలీదు,
ప్రచండమైన శాపానివో తెలీదు.

1986

Tidying your saree, leaning over the balustrade,
You ask me when you should come home.
If so, who is it I undress, cling to,
And cry over every night in my room?

You return my gifts and grief,
saying idol worship is wrong.
Then, stepping back in humility,
You suggest I should seek a Guru instead.

Are you a blessing or a curse,
I wonder.

2022

# Poem of Pity

*The cow is a poem of pity*

MK Gandhi

ఆవు కాలు విరిచేసారని అమ్మ కన్నుల్లో నీళ్ళు.
కాని ఎందుకు శోకించడం?

నిత్యం ఎండిపోయిన డొక్కల్తో ఆవులు బంజరలో
తిరుగుతూనే ఉన్నాయి.
బీళ్ళువారిన పొలాల్లో కంకాళాలు మూలుగుతూనే ఉన్నాయి.
ఒడిలిపోయిన పొత్తికడుపు తల్లులు మంగళసూత్రాలు
కళ్ళకద్దుకుంటూనే ఉన్నారు.
చింకి తలల పసిపాపలు తమ శాపగ్రస్త హస్తాల్తో
భూమిని మోస్తూనే ఉన్నారు.

అయినా సరే-
కవులు దేశాన్ని కీర్తించడం మానరు.
నేతలు శాంతి ప్రకటనలు చెయ్యడం మానరు.
ఎన్నికలు ఆగవు.
సభలు ఆగవు, విందులు ఆగవు, వినోదాలు ఆగవు.

తమ్ముడూ!
నువ్వు ఇదంతా కుట్ర అంటావు, నేనలా అనుకోను.
వాళ్ళేం చేస్తున్నారో వాళ్లకే తెలీదంటాను
(దేవా, దేవా, నా చేతిని ఎందుకు విడిచావు?)
ఈ దేశంలో చచ్చిపోయిన వాళ్ళ కోసం ఏడవనక్కర్లేదు.
బతికున్నవాళ్ళకోసం, వాళ్ళ బిడ్డలకోసం మాత్రమే ఏడవాలి.

# Poem of Pity

*The cow is a poem of pity*[6]

MK Gandhi

Our cow was beaten, and Mom shed tears.
But why the tears?

The famished land is crowded with barren cows.
Skeletons groaning across a desolate land,
Mothers with sunken bellies pray for their husbands,
Destitute children with unkempt hair carry
the burden of the planet.

Yet,
Poets never stop praising the nation,
Leaders never stop signing declarations of peace.
Elections never stop.
Entertainment doesn't stop, dinners don't stop, and
Discussions don't stop.

Brother,
You say this is all conspiracy-I disagree.
I believe they know not what they do.
(My God, my God, why have you forsaken me?)
In my country, we need not mourn the dead-
Let us lament the living and their children.

Historians will not allow history to die,
And no one helps the starving survive.

అశోక ధర్మచక్రాల్నీ, దీన్ ఇల్లాహీల్నీ చరిత్రకారులు చావనివ్వరు,
అన్నంలేక చస్తున్న వాళ్ళని ఎవరూ బతకనివ్వరు.

ఏడవండర్రా, ఏడవండి.
నా దేశంలో బతకడమే ఒక శోకగీతం.
దేవుణ్ణీ, మనిషినీ కూడా వధిస్తున్న వాళ్ళం.
ఏం చేస్తున్నామో తెలియకుండా ఏడవండ్రా ఏడవండి.
గంధకమూ, అగ్నీ వర్షించేదాకా ఏడవండి,
పిల్లలు లేని గొడ్రాళ్ళే నయమనిపించేటట్లు ఏడవండి.
నేలని చీల్చుకుని తుపాకులు చిగురించేదాకా ఏడవండి.

దేహాలు రొట్టెలుగా,
రక్తం మధువుగా,
ఆకలి తీరేదాకా ఏడవండి! ఏడవండి! ఏడవండి!

1986

Cry, my beloved country.
Living here is worse than a poem of pity.

As we assassinate both God and man,
Cry, since we know not what we do.
Until fire and brimstone rain, cry.
Cry aloud that the barren are blessed, and
Cry until guns sprout from the ground.

Body be bread,
Blood be wine,
Cry until your hunger subsides,
Cry, cry and cry.

2022

## నా ఊరు గురించి గీతం

నా ప్రపంచం నా ఊరితోనే మొదలయ్యింది
అది నా ప్రాచీన చరిత్ర

అక్కడ అప్పుడు నాకు ఆకలి లేదు, శోకం లేదు
అరణ్యాన్ని వసంతాలు అలంకరించేవి,
దిగంతాల్ని తుషారాలు ఆవరించేవి
భూమిపై శాద్వలాలు కుసుమించేవి,
రాత్రులు వెన్నెల్తో తడిసిపొయ్యేవి.

నా జీవితం నా ఊరితోనే మొదలయ్యింది
అది నా జనని గర్భం.

అప్పుడక్కడ గాలుల్లో పాటలు ప్రవహించేవి,
పొలాల్లో కలలు పండుతుండేవి
నక్షత్రాల్ని తలలో తురుముకొని భూమి
ఈశ్వరుడి వక్షాన్ని మమతతో హత్తుకొనేది.
అది నా బాల్యం.

... ...

సంధ్య పడింది, సంత పలచబడింది
బృందగానం సన్నగిల్లింది, మృణ్మయపాత్రలు పగిలిపొయ్యాయి.
ఎడతెరిపిలేని తుపాన్లు ఏటిదిశను మార్చేసాయి.

ఇప్పుడక్కడ గాలుల్లో పూలమధువులు లేవు
పిల్లలనేత్రాల్లో నవ్వులు లేవు
అక్కడ సదా ఆకులు రాలుతున్న చప్పుడు

## Song of My Village

My world began with my village
It is my genesis.

In those days, I knew no hunger, no sorrow
Seasons of spring adorned the forest
The horizons were drenched in dew
Meadows bloomed with flowers,
And nights brimmed with moonlight.

My life began with my village.
It was my mother's womb.

In those days, songs wafted in the winds,
Dreams gathered in the fields.
The earth, adorning her braid with stars,
Would embrace God tight-
That's how my childhood passed.

... ...

Evening fell, the fair dispersed
The chorus faded, pots shattered
Incessant storms swept in every direction.

No nectar in the air,
No smiles in children's eyes-
Only the crackle of dying leaves,

చెవుల్ని కాల్చే ఎండ.
పొలాల్లో ప్రేతాకారాలు, పసిశవాలు, పైని గద్దలు
ఎండిన డొక్కలు, చిక్కిన పశువులు, కూలిన ఇళ్ళు.

... ...

ఇప్పుడు వినిపిస్తున్నవి గంగాలమ్మ పాటలు కావు
ఎక్కుపెట్టిన ప్రశ్నలు.
ఇప్పుడు కనిపిస్తున్నవి రంగుల జాతరలు కావు
అడవుల్ని దువ్వుతున్న కాకీ దుస్తులు.

... ...

వృద్ధురాలయిన ఆ స్త్రీ మాత్రం సహనంగా మవునంగా
పొలంలో కలుపు తీస్తోంది.
ఆమె రుజాగ్రస్త వికృత వదనంలో
దూరవసంతం తొంగిచూస్తోంది.

నా ఊరు నన్ను కన్నది
దాన్ని ప్రేమించకుండా ఉండలేను.
ఇప్పుడు కొత్తవ్యవస్థని కంటోంది
కనుక ప్రణమిల్లకుండా ఉండలేను.

1986

The sun that scorches the skin.
Across the fields-phantoms, dead infants, vultures,
Dried ponds, skeletal cattle, collapsed homes.

… …

No more songs of Gangalamma[7]-
Only questions taut as bowstrings.
No more festival colors-
Only army hands combing the forest.

… …

Yet the solitary weeder, tends the field
Patiently, silently.
Through her pain-stricken, distorted face,
A distant spring glimmers.

My village gave birth to me-
I cannot but love it.
Now it labors toward rebirth-
I cannot but bow to it.

2025

# From

# *Ontari Chela Madhya Okkatte Mana Amma (1995)*

After five years at Rajahmundry, my life took a new direction. Having completed my postgraduate studies in philosophy and been selected as District Tribal Welfare Officer through the Andhra Pradesh Public Service Commission, I left in 1987 for tribal areas where I would work for the next thirteen years-a beginning that shaped my commitment to tribal communities until my retirement in 2022.

Over the next eight years, I worked across four districts-Parvatipuram, Kurnool, Adilabad, and Paderu-among the tribes such as Savaras, Gonds, Kolams, Koyas, and Chenchus. My work focused on opening schools and ensuring quality education in regions still marked by exploitation and continuous unrest. The work was relentless and often met with resistance, leading to untimely transfers. Yet it brought profound rewards: enrollment explosions, institutional advancements, and the quiet dignity of communities embracing education.

The Dandakaranya and Nallamala forests, the endless mountain ranges, the ever-changing colors of seasons and the mist and sunshine over remote villages at 3,000 feet above sea level-the tribals and their children-constituted my emotional landscape.

While my outward life was full of activity working with people and their dreams, the inner loneliness continued, now in a different form: longing for a nameless feminine presence, akin to the muse that haunted 19th-century French Symbolist poets.




Throughout these years, I missed the literary companionship I had enjoyed at Rajahmundry. My remote postings offered neither the luxury of books nor the leisure for sustained reading. Yet I penned a few poems during rare moments of solitude, revising them as I moved from one posting to another.

In 1995, I published *Ontari Chela Madhya Okkatte Mana Amma* (In the Lonely Fields, Alone, Our Mother), a slim volume of 37 poems. C.V. Krishna Rao, a poet and my mentor in tribal development, wrote the introduction. Nyayapathi Srinivasa Rao, a poet and connoisseur, ranked this book second only to Sri Sri's legendary Mahaprasthanam in its vitality and pathbreaking sensibilities.

All these years, I was torn between different paths toward liberation-ways to free people from centuries of oppression, illiteracy, and poverty. Government programs pursued with sincerity stood on one side; violent extremism stood on the other; and the larger Gandhian ideal of staying away from power and getting immersed in grassroots transformation on another level. But what shocked me most were systemic hurdles: incompetence, corruption, lack of empathy, and institutional inertia.

While I discharged my responsibilities with outward zeal, an internal struggle raged within me. Yet my struggle was not political; it was philosophical. Finally, I reached a realization: change doesn't happen in a single day, nor in a single way. Once I crystallized this understanding into a poem in 1992, I fell silent. I did not return to poetry for almost another ten years.

## కందుకూరి వీరేశలింగం గారికి

ఏ చేతులు నీ మీద రాళ్ళు రువ్వాయో
ఆ చేతులే నీకు విగ్రహాలు నిర్మిద్దాం, రమ్మంటున్నాయి
నన్ను క్షమించు, నేను రాలేను
నాకు చేతుల్నిండా పని వుంది.

1987

# To Kandukuri Veeresalingam[8]

The hands that pelted stones at you
Now call me to build your memorial
Forgive me, I cannot come
My hands are full of work.

2025

## సెలవు రాజమండ్రీ సెలవు

సెలవు నా ప్రియనగరమా, సెలవు
సెలవు నా వారణాసికి, నా వియన్నాకి, నా డబ్లిన్ కి, సెలవు నా
ఏథెన్సుకు
తన సహస్ర ప్రజానీకపు చేతుల్తో అందించిన జీవఫలపు
చేదివిషపానానికి.

సెలవు గౌతమికి, గౌతమీ గ్రంథాలయానికి
సెలవు రాజవీథికి, కందకానికి, కోటగుమ్మానికి, కోటిలింగాలకి
సెలవు ఉరికంబాల చెరువుకి.

సెలవు విక్రమహాలుకి, పురమందిరానికి
సాహసోజ్జ్వల చరిత్ర కలిగిన సుబ్రహ్మణ్య మైదానానికీ
స్మగుల్డు సరుకులమ్ముకునే నల్లమందు సందుకి.

సెలవు కళాకేంద్రానికి, కళాసమితికి, కళాదర్బార్‌కి, కళాకారులకి,
కళావంతులకి
సెలవు నీ విశిష్ట సమావేశాలకి, వక్తలకి, నీ సంస్కర్తలకి.

సెలవు నీవు కలిపి పెట్టిన అన్నం ముద్దలకి
సెలవు నీవు రుచి చూపిన ఆకలిరాత్రులకి
సెలవు నీ ఆగ్రహానికి, అనుగ్రహానికి, నీ ఔదార్యాలకి, నీ దగాలకి
నీ విశాల బాహువులకి, సంకుచిత మనస్కులకి, నీ అర్థరాత్రులకి, నీ
వ్యర్థ రాత్రులకి.

సెలవు నీ చిరుజల్లులకి, వెన్నెల తునకలకి
డిసెంబరు చలిలో సురభిళించే చామంతులకి, క్రిస్మస్ కాంతులకి.

సెలవు నీ ప్రోపగాండాకి, నీ ప్రదర్శనలకి
నువ్వు పైకి చెప్పుకోలేని నీ సనాతన వ్రణాలకి, నీ పురాతన ఋణాలకి

## My Beloved City, Farewell

My beloved city, farewell
Farewell to my Benares, my Vienna, my Dublin, and my Athens.
Farewell to the bitter hemlock
that its people brought me.

Farewell to the river and the library,
Farewell to the square, to the moat, to the fort gate,
and to the gallows.

Farewell to its sacred cemetery,
to the meeting hall, to the town hall, and
to the ground that was soaked
in the blood of martyrs.
Farewell to the black market and to the opium street.

Farewell to art halls, art leagues, artists, and art girls.
Farewell to your grand meetings,
your spokesmen and your statesmen.
Thank you for the morsels of kindness and goodwill.

You fed me starvation, and I bid you farewell.
Farewell to your anger, your affection, your benevolence, and your treachery.
Farewell to your large-hearted embrace,
your narrow-minded people, and
your restless midnights and your glittering nights.

సెలవు నీ నీడన గడిచిన నా కాలానికి, నీవు వినిపించిన కవితలకి,
నా కోసం తెరచిన తలుపులకి, ఆదరణకి
సెలవు నీ మనుష్యులు చేసిన అవమానాలకి, ద్రోహాలకి
సెలవు నీవు వర్షించిన సంగీతాలకి, రగిలించిన వేదనలకి
నీ నృత్యాలకి, నీ దగ్గరే తప్ప మరెక్కడా చెల్లని నీ సత్యాలకి.

సెలవు నీ కానుకలకి, ఆశీస్సులకి, అభిశంసలకి
సెలవు నీ సంరంభానికి, నీ శూన్యానికి
సెలవు నా ప్రియనగరమా, ఇక ఎన్నటికీ సెలవు.

1987

Farewell to your showers and sprinkles,
Farewell to your chrysanthemums and
your marigolds.

Farewell to your pomp and pomposity,
Farewell to your ageless maladies and
your age-old ailments.
Farewell to the time that I spent with you
and the poems you read.
Farewell to the doors you opened,
the comfort you provided, and
the betrayals and humiliations you dealt.
Farewell to the songs you sang
and the sorrows you sparked,
Farewell to your jubilation and your truths
that crumble beyond your borders.

Thank you for all your gifts, blessings, and curses.
Leaving your resentments and excitements behind,
My beloved city, I bid you farewell forever.

2022

## గోపీచంద్రుడికి మూడు పద్యాలు

1

ఎన్ని రాత్రులో నా గదిలో ఇద్దరం
ఇష్టంతో, కష్టంతో
ఒక వర్ణచిత్రాన్ని రచిస్తూ వచ్చేం.
అతనావేపునుంచీ నేనీవేపునుంచీ దారాలు అల్లుకొచ్చేం.

ఇప్పుడా ముఖచిత్రంలో కనిపించింది
అతనికి అతని పోలికలూ, నాకు నా పోలికలూ.

ఇందులో వింతేముంది?
దాన్నట్లా లోకం ముందు పెడితే
ప్రతి ఒక్క మనిషికీ అందులో తన అసలు ముఖం తగులుతుంది.

2

ఈ వూళ్ళో ఉన్నన్నాళ్ళూ ప్రతి సంధ్యా
నేనతన్ని తల్లికోసం పిల్లవాడిలా ప్రతీక్షించేను.

అతను రాగానే
నన్ను ఖండఖండాలుగా తరుక్కుని అతనిముందు పోగుపడేవాణ్ణి.

అప్పుడాతను తన కళ్ళనుంచీ, వాక్కునుంచీ స్రవించే అంజనమేదో
నా ఖండితాంగాలకు పూసి తాను నడిచే దారిపొడుగునా నాటేవాడు.
నా ఆత్మలో మోగే రంపపు చప్పుళ్ళు విని 'ఇక, పుష్పించు' అనేవాడు.

అట్లా మేమిద్దరం
ఈ వూర్ని వుద్యానం చేయాలని చూసేం.

## A Triptych to My Friend

### 1

Together, we have been painting
In my room, night after night.
He started from one side and I from the other.

Drawing contours, joining colours,
The finished painting showed a portrait
In which he could see his face and I could see mine.

If we put this in front of the world, no wonder,
Everyone would see their face in it.

### 2

In this town, I waited for him every evening
The way a child waits for his mother.

As soon as he arrived,
I would rip myself apart and throw the pieces
at his feet.
He would anoint the pieces
With an ointment that oozes from his looks, then
Plant them along the path.
While the buzzing saw bled my heart,
He would say, “Now, start blooming!”

This is how we tried to turn this town into a garden.

3

ఇద్దరం చూడాలనుకున్న రాజఘాట్
తను ఒక్కడే చూసాడు.

అక్కడొక వృద్ధుడు రాట్నం పైని ఒడికిన నూలుపోగుని
నాకు కానుకగా తెచ్చాడు.

అతనేం చేసినా ఇలాగే ఉంటుంది.
అతనేమీ చెయ్యకపోయినా ఇలాగే ఉంటుంది.

1987

## 3

We both wanted to see Rajghat together,
But only he got to go.

As a gift, he brought a piece of yarn
Spun on a charkha.

This is how he does things.
This is how he doesn't do things.

2022

# హైదరాబాద్: రెండు పద్యాలు

1

తొలిసంజకాంతిలో నగర పుష్పం విప్పారినది
మోటారు వాహనాలు జుమ్మని ముసురుకున్నాయి.

పౌడరుపూత దేహాల ఉద్వేగం, టైర్లు, డీసెల్
తాజా వార్తాపత్రికలు, పొగ, సబ్బువాసన్
దైనందిన నగరజీవితపరిమళం నన్నల్లుకుంది.
ఈ శతపత్రవక్రరేఖల వలయాల్లో దినమల్లా తిరిగిన దారుల్లో
తిరుగుతాను.

సెకండ్ హాండ్ పుస్తకాలు, అభిప్రాయాలు
వేళతప్పని నమాజులు, కిళ్ళీలు, ఉమ్ములు
చర్వితచరణాలయిన నీతులు, బురఖాలు
పాలుచిమ్మే యాపిల్ పండ్లు, రహస్యద్వేషాల మొగలాయి
దర్బారులు-

ఎంత తిరిగినా
ఎన్ని సార్లు వచ్చి వెళ్ళినా
ఈ నగరం తన రహస్యాన్ని నాకు చెప్పనే చెప్పదు.

మళ్ళీ సంజెవేళకి నగరం ముడుచుకుంటుంది
అలిసిన గుమస్తాల్ని
ఇళ్ళకు మోసుకుపోతున్న సిటీబస్సుల వెనగ్గా
నలిగిన రోడ్ల మీద విద్యుద్దీపాల వింతనగరం పుట్టుకొస్తుంది.
మానవసంచారపు అమాయికమైన అట్టహాసం కింద
ఏ రహస్య విషాదం దాగివుందో
దూరంగ గోల్కొండ గొణుక్కుంటుంది.

## A Diptych to Hyderabad

### 1

As dawn breaks, the city blossoms,
With a buzz, the motorcars swarm around.

The automobiles, diesel, and smoke,
Daily newspapers, talcum, and fresh soap's scent-
The scent of daily routine surrounds me.
And I spend the day drifting through the city's lanes.

Second-hand opinions and used books,
Prayers faithful to their hours,
Dark spit-stains across the walls,
Fading morals, traditions losing their grip,
Apple cheeks that spill milk and
the hidden hatreds of royal courts-

You may go around any number of times,
The city will not share her secrets with you.

As dusk falls, the city shrinks.
Behind wheezing buses, a strange city surfaces
Carrying tired government staff home.

And far away, Golconda mumbles to herself
The grief of the populace.
A sadness looms in the heat and the din of Abids Circle.

అర్థరహితమయిన ఆబిడ్సు రోడ్డు సంరంభం
అస్పష్టమయిన దిగులుని రేపుతుంది
కాంక్రీటు రాక్షసాకృతుల నీడలనుంచి
బెదురుగా నంగిరిగా సందులోకి తప్పుకుంటుంటే
ఎవరి జెడలో జాజిచెండో నా బుజానికి రాసుకుంటుంది.

అట్లాంటి ఒక క్షణం మైమరపులోనే
బహుశా ఒక నగరం వైభవమంతా ఉందనుకుంటాను.

2

భ్రాంతిలేని జీవితాన్నే కోరుకున్నాం మనం.
జీవించడం ఎలానూ తప్పదు
ఒక స్వ్పాన్ నమ్మకాన్ని కూడా కలపమన్నాం.

కాలవగట్టు నీడన సోమరి కునుకు తీసిన మధ్యాహ్నాల్లో
'ఏది నిజంగా ఏమిటి'
అన్న ధ్యాసే లేదు మనకి.

వ్యాపకాల్ని వెతుక్కుంటో రోజులకి రోజులు
ప్రయాణాల్లో కూరుకుపోయినపుడు
ఒకటి రెండు సందేహాలు కలిగినా
ప్లాట్ ఫాంల పైని పోర్టర్ల సందడి కమ్మేసింది మనని.

ఇప్పుడిక ఈ వేగాల ఆరాటాల అల్లిక జిగిబిగిలో
కాళూ చేతులూ కూరుకుపోయి
ఆక్రందించడమొక్కటే  మిగిలింది మనకి.

అన్నీ ఉన్నాయి ఇక్కడ
అనుభవించడానికి తీరిక తప్ప.

ఇంక జీవితానికి అర్థం వెతక్కు.

As you slide into an alley from
The shadows of the towering skyscrapers,
Fragrant jasmine in someone's braid
pierces your heart.

Perhaps the glory of a city lies
In such a fleeting moment.

## 2

We wished for a life without illusion.
All we needed was a spoonful of faith
in this cup of life.

When we napped on the canal banks under cool shade,
Why and what never crossed our minds.

Day after day, we searched for our true calling.
When doubt and dissent arose,
The shouts of the porters on the platforms
silenced them.

Now we're caught in the maze of speed and
the web of greed,
And the only way out is to pluck your heart out
and lament.

We have everything here to enjoy,
Except for the leisure to taste them.

Please, do not seek any meaning in our lives.

అభిలషించినదానికీ అందినదానికీ మధ్య
ఆ అందమైన తెరనట్లా ఉండనివ్వు.

మనోహరమూర్తి రెబెకాని ముసుగు తొలగించి
చూడాలనే ఆ శిల్పి తపించాడు.
కాని అతనూ మానవుడే కద.

మన విషాదమంతా తొలగించలేని ఆ చివరి తెర.
భ్రాంతిలేని జీవితం ఎంత సుందరమో తెలీదుగానీ
ఈ భ్రాంతిబంధురమైనదే అత్యంత సుందరం మనకి.

1987

Keep the thin veil between what we wished
and what we got.

The sculptor longed to reveal
What lay beneath the veil of beautiful Rebecca[10]-
But he, too, was mortal, wasn't he?

What disquiets us is life's ultimate veil,
The one we cannot lift.

Unillusioned life may be beautiful,
But illusioned life is more beautiful still.

2022

## ఇప్పుడు రాస్తున్న కవిత

నేను ఇప్పుడు రాస్తున్న కవిత
ఒకనాడు నీ కిటికీ పక్కగా ప్రవహిస్తూ వచ్చి ఆగుతుంది.

నువ్వు దాని పక్కగా కుర్చీ జరుపుకుని కూచుంటావు.

నీకేమీకాని నా వ్యక్తిత్వ ఛాయ
నాచులాగా పరుచుకుంటుంది.
ఏదో మిలమిలమని అంచుల్లో మెరుస్తుంది.

నువ్వు దయతోనో అర్థంకాని ఆసక్తితోనో
దుస్తుల్ని విప్పకుండానే ఆ నీళ్ళలోకి దిగుతావు.
మెత్తని నీ పాదాల్ని ఒక వెర్రిచేపపిల్ల చుట్టుకుంటుంది.

'అబ్బ ఎంత దుర్గంధం' అంటూనే
ముందుకి వంగుతావు,
నీ కాళ్ళని ఒణికిస్తున్న ఆ సజీవస్పర్శని నీ చేతుల్తో అందుకోవాలని.

తడిసిన నీ వేళ్ళ చుట్టూ, మోచేతుల చుట్టూ
మిలమిలలు అల్లుకుంటాయి.
నీకు తెలీకుండానే నువ్వు లోతుల్లోకి జారిపోతావు.

చేపపిల్ల తప్పుకుపోతుంది.
నువ్వు కూడదీసుకుని లేచేటప్పటికి
నీ ఒళ్ళంతా నా అక్షరాల వాసనా, నాచూనూ.

1987

## The Poem I Write Today

One day, this poem will flow to your window.
As you pull your chair near, you
See my moist words as strange and slushy.

Yet, deep down, something sparkles brightly.
You step in with a trembling heart and
A tiny fish tickles your feet.

‘What a stench,’ you mutter.
Bending down, you feel it with your hands.
In the shimmering waters,
You get wet first through your fingers,
Then up to your sleeve.

Unaware, you sink into unknown depths.
The young fish slips fast, and when you rise,
Your body reeks of my poetry.

2022

## నూర్ జహాఁ

నేను పిలుస్తానో నువ్వే వస్తావోగాని ఆ క్షణం మన చుట్టూ
వందలు వేలు అడివి పువ్వులు సురభిలిస్తాయి.
నువ్వు నీ పాటల తేరులోంచి స్మృతుల పరదా తప్పించి
కమానుతో ఉప్పెన్లానో, తుపానులానో నిలువెల్లా వూపుతావు.

రాత్రి గడిచిపోతూంటుంది.
చల్లని వెన్నెలల పెళ్ళి ఊరేగింపులో
ఆకాశవీథిలో తారకల కారవాఁ నిశ్శబ్దంగా సాగుతుంది.
పల్లకీలో అరమోడ్పుగా చిరునవ్వే నవవధువల్లే జాబిల్లి.

పాదాల్ని కుంగదీసే ఎడారి ఇసిక పొరల వలలనుంచి
చూపుల్ని వేటాడే ఎండమావుల ముక్కుతాళ్ళనుంచి
ఈ పిట్టని ఆదరించి ఎగరేస్తావు.
ఏ ఆకుపచ్చని ఒయాసిస్సు నీలి అలలో కదా నీ పాటలు.

నీ స్వరం
ఏ అపరిచిత గృహాల్లోంచో నా ఆత్మీయులైన స్త్రీలు
పిలిచినట్టుంటుంది
పాలపైని మీగడలా నీ గానంలో పేరుకొనే ఆనందపల్లవం
దిక్కులేని ఆడవాళ్ళకి ఏ జీవనమాధుర్యమో క్రమంగా
అందినట్టుంటుంది.
నువ్వు తలుపులు తీసి
నీ కురుల్ని సవరించుకుని
నీ పెదాల సరసిలోంచి పాటని మృదువుగా పుష్పించగానే
వెయ్యి లక్షవీ సారంగులు తీయని బాధతో దిగులుగా
అల్లల్లాడతాయి.

## Noor-Jehan[9]

When you come, invited or uninvited,
Wildflowers bloom all around us.
Playing me like a bow upon a violin,
You lift the curtain of memories from
The vessel of your song,
Engulfing me like storm and surge.

The night moves on like a wedding procession,
while
The moon smiles from her palanquin.
The caravan of stars proceeds in silence.

You release this bird from snares of mirage and
sand.
Your songs float like blue waves from a green
oasis.
You beckon me like one of my dearest
Calling from a distant land.

Your joy spreads upon those forlorn like
cream on milk.
As you open the door, adjust your hair,
As a song opens on your lips,
Hundreds of sweet sarangis in Lucknow
moan as one.

In the gardens of paradise, Mir, poet of poets,
faints.

మీర్ కవి చక్రవర్తి ఏ పిరదౌసు పారిజాత వనాల్లోనో
స్పృహతప్పుతాడు.
ముల్లాలు, మానవగణ పాలకులు
ఒక తృటి మైమరచి ప్రచారాన్నీ, యుద్ధాన్నీ వదిలేస్తారు.

నువ్వు పాటలు పాడుతుంటే
మాఘఫాల్గుణాల మధ్యాహ్నాల్లో
కొండ అంచుల్లోంచి వూగే ఎండుటాకుల ఊయెలల్లో
దిగంతాల దాకా వూగిన నా పసితనం నన్నావరిస్తుంది.

అప్పుడు నా దేహం కరిగి, ఒలికి, చిట్లి లోకమంతటా చిందుతుంది.
ప్రతి బాధాదగ్ధ మానవుడి కపోలాలపైని నిలుస్తుంది.

నువ్వు శబ్దాన్ని మృదువుగా నీ స్వరపేటికలో మడిచిపెట్టగానే
చెదిరిన అనేక వేల నా ఆత్మశకలాలు ఒకటిగా చేరతాయి.
అప్పుడు లోకంలోని అన్ని బాధలూ నేనే, అన్ని ఆనందాలూ నేనే.

నీవు గోరంత దీపానివి, నూర్ జహాఁ!
నువ్వు కొండంత వెలుగువి, నూర్ జహాఁ!

1987

For a moment, priests and princes cease their
preaching and their wars.

When you sing, I remember late winter
afternoons,
The sound of falling leaves in my mountain
village.
Then my heart melts and spills everywhere,
Anointing the forehead of every suffering soul.

As your vocal cords fold back the notes,
My broken heart becomes whole again.
I become one with all the joys and pains of this
world.

You're a tiny spark, Noor Jehan, and
You're a world of light.

2022

## నటాషా! నటాషా!

అశ్వారోహణ, నిరసన వాక్యం, తుపాకిమందు, ఆఖరివిందు
ప్రతి అడుగు అవతల కురుక్షేత్రమే.
విధితో ఆడిన ప్రతి పాచిక అంతరార్థం అస్త్రధారనే.
ఇష్టమయినా, అయిష్టమయినా
ప్రతి పోరూ పోరుని తప్పించుకోడానికే.

'ఇది నా ఇల్లు'
'ఈ పువ్వు ఎంత బాగుంది'
'మన మిత్రుడితో ఈ రోజు గడుపుదాం'
ప్రశాంత జీవితం కోసం కోరిన ప్రతి ఆకాంక్షా
ఏ వ్యూహానికో పన్నిన ప్రతి వ్యూహమే.

తన చల్లని మేడపైన కిటికీ చెంత
వెన్నెల వీణా తంత్రులకి గాయపడిన బాలిక,
సంగ్రామరంగంలో మొదటి గాయపు రుచికి మత్తిల్లిన యువకుడు,
అవధుల్లేనిదేదో అపరిమితమయింది
తమని తాకినట్టయి కలవరపడ్డవారే.

వాడు యుద్ధం ఫలానా దానికోసం అంటాడు, నేను నమ్మను
వాడు యుద్ధం శాంతికోసమే అన్నా కూడా నమ్మను
తన సమాధిలోంచి ఒత్తిగిలి టాల్‌స్టాయి ఇప్పటికీ
'నటాషా, నటాషా' అంటో మూల్గుతున్నాడు.

ఆ బరువైన పుస్తకం పైన తలాన్చి నిద్రపోతున్న నా చెవిలో
'శాంతిని అభిలషించడమే అన్నిటికన్నా అశాంతి'
అంటో గొణుక్కుంటున్నాడు.

1987

## Natasha! Natasha![11]

You might attend the last supper or march in protest,
Mount a horse, or load gunpowder-
With each step you take, you get closer to Kurukshetra.
Should you roll the dice, you might have to take up
arms;
And every fight is about escaping from one.

If you say 'this is my house' or
'What a beautiful flower!' or
'Let's enjoy the evening together' or
say you want a peaceful life,
You are, even so, plotting your resistance.

A girl lacerated by moonlight on her balcony,
A boy drunk on the taste of his first wound-
Both felt captivated and unbound.

People rationalize why war is inevitable.
Even if they claim war brings peace,
I remain unconvinced.
As he turns in his graveyard,
Tolstoy still murmurs: 'Natasha! Natasha!'

As I dozed off over his massive work, he whispered:
'The more you seek peace, the more restless you
become.'

2022

## దండకారణ్యంలో రెండు వారాలు

అంధకాముకుని రాక్షస కాయం పైని
ఎవరో దయగా వర్షించిన అశ్రువులై నక్షత్రాలు.

ఈ అందమైన ఆకుపచ్చనితనం లోతుల్లో
శమించని కాంక్షలు, పూలల్లో క్రూరమైన మధువులు.

ఆయన ఇక్కడ కాంచనమృగం వెంటపడ్డాడు.
రాక్షసమైన ప్రతిదాన్నీ సంహరించాలని అశపడ్డాడు.

నేనూ రాక్షసమైన దాన్నల్లా ద్వేషించాను.
కాని ఆ ద్వేషం ఎంత రాక్షసం.

కాంచనమృగమే నన్ను వేటాడుతోంది.

వృక్షాలు, పరిమళాలు, నక్షత్రాలు, ఆకాశం
కనిపిస్తున్నది ప్రతీదీ నన్ను వేధిస్తోంది,
వినిపిస్తున్నది నన్ను వేధిస్తోంది.

నానుంచి విడుదల కావాలనుకుంటే
నన్ను కోల్పోడమే మిగిలింది.

పధ్నాలుగు దినాల ఏళ్ళ మన్వంతరాల ప్రవాసంలోంచి
నన్ను నేను చేరాలనుకుంటున్నాను.
ఏది యుద్ధం? ఏవి ధనుర్బాణాలు,
ఏరి ఖరదూషణులు? రావణులు?

దిగువ లోయల్లో గొల్లపిల్లవాడు పిల్లంగోవి వూదుతాడు.
తిరిగిరాని మార్గమేదో చూపి పంపుతాడు.

## In Dandakaranya : Two Weeks

Like tears shed on the body of a blind beast,
The stars shine down over the forest.

Deep in the beautiful greenery of savage desires,
Bitter honey abounds in the flowers.

Once, he chased the golden deer here,
Hunting down everything demonic.

I, too, hated all things demonic-
The hatred itself was demonic.

Now it's the golden deer that's after me.

The trees, the scents, the stars, and the sky-
Everything I see and hear haunts me.

I lost myself instead of liberating myself.

After an exile of fourteen days, years, or ages,
I hope to find myself.
Where are my bows and arrows for the battle?
Where are the fourteen thousand demons
that ravage the forest?

In the valley, the cowherd boy plays the flute,
Making his way through a path that doesn't look back.

ఈ ప్రవాసం సాగకుండా,
జీవనజలధికి సేతువు కట్టకుండా
సంగ్రామం, అగ్నిపరీక్ష లేకుండా
నేను కోల్పోయింది నేను పొందితే ఎంత బాగుణ్ణు.

1987

I wish I could regain what I lost
Without the exile, the bridge across the sea,
The fight, and the ordeal by fire.

2022

## ఊడ్పులు

దూరదిగంత వీథుల్లోంచి, కొండల ఎగుడు దిగుళ్ళమీంచి
తొలిస్తన్యధారల్ని కురిపిస్తూ మేఘధేనువులు కదలివస్తున్నాయి.
పసికాళ్ళతో, చేతుల్తో, కళ్ళతో లేగదూడలు ఎగిసిపడుతున్నాయి.

అగ్నివాయువులు వీచిన మహాగ్రీష్మాలు ఆ ఎండలేవి?
నింగి ఆ కొసనుండి ఈ కొసదాకా నీలిమేల్ముసుగుతో
నిలిచి చూస్తున్న ఈ కన్య ఎవరు?
వంగి బారులు తీరి తదేకదీక్షతో ఈ స్త్రీలు
తమ చేతుల్తో రచిస్తున్నదేమిటి?

ముద్దలుగా కరుగుతున్న మట్టిలో మంత్రాక్షర పంక్తులు.

కురిపించు నీ కండల స్వేదాన్ని
అమృత జలధారల్లో వివశత్వంతో కరిగిపోతున్న విరాట్ శరీరాన్ని.
చాళ్ళు తీసినవి నాగలి కొర్రులు
గునపాలు, పారలు, మట్టి తట్టలు, వందలు వేలు చేతులు
వేళ్ళ సందుల్లోంచి చల్లిన బంగారు విత్తనాలు.

ఈ భూమి ఎవరిది? ఈ గింజల్ని విత్తి పండిస్తున్నది ఎవరికోసం?
ఇప్పుడు దస్తావేజులు లేవు, భూమి హక్కులు లేవు,
రెవెన్యూ కోర్టులు లేవు
ఉన్నవి సన్నగా వణికించే చిరుజల్లులు, హాయిగా తూగాడే
గడ్డిపోచలు.
ఈ లేతకంకుల్లో పాలుపొంగినప్పుడు కదా
ట్రాక్టర్లు, మార్కెట్ యార్డులు, గిడ్డంగులు గుర్తుకొచ్చేది.

## Planting Paddy

Across the mountain slopes, like cows with udders
taut with milk,
Clouds advance on the horizon.
Calves frolic-tiny hooves, delicate limbs, bright eyes.

What happened to those hot days of parching winds?
Who is this maiden behind a blue veil, gazing at us?
What do the women carve so intently in a row?

Some magical script upon the mud.

Pour out your sweat-
One body, the masses,
Drenched in heaven's nectar.
Crowbars, spades, trays by the thousands-
Hands transplanting seedlings of gold.

Who owns this land? Whose seedlings are they?
For whose harvest?
Forget, for a moment, all claims and contests.
Now: only trembling rain and swaying grass.

Only when the stalks of paddy
Bend under their own weight do we think of
Threshers and tractors, stores and sales.
For now, no worries trouble us.
Weariness will sink into sleep.

ఇప్పుడే ప్రశ్నలూ లేవు, భయాలు లేవు, బాధలు లేవు
ఈ రోజంతా ఆనందమధురమైన శ్రమ, రాత్రికి విశ్రాంతి.

శ్రమిస్తున్న స్త్రీల పాదాల చుట్టూ వెన్నలాంటి మట్టి.
మెత్తగా బురదలో దిగబడుతున్న ఆ అడుగుల్లో అడుగుల్ని కలుపు.
నేల నిన్ను నీటివలతో బంధిస్తుంది.

ఐక్యం కోసం, ప్రేమ కోసం, ఆదరణ కోసం
ఎవరి చేతులూ ఖాళీగా ఉండవు.

అందరితో పాటు ఆశల్ని నాటు,
కష్టిస్తున్న చేతులకు తోడుగా నీ చెయ్యి వెయ్యి.
ప్రేమ జలజలమని కురుస్తుంది, ఆదరణ గలగల ప్రవహిస్తుంది.
మట్టి మధురాతిమధుర ఫలంగా వికసించి మనుషుల్ని
ఒక్కటి చేస్తుంది.

1988

The women toil, mud swallowing their feet.
Join them, follow their steps-
Mud and water claim you.

Now hands have no time to express affection.
Transplant your hopes with working hands.
Then love pours down like rain,
The ripened land joins all as one.

2022

## ఆకుపచ్చని జీవకాంతి

ఆకుపచ్చని జీవకాంతి ఆకాశానికి అడ్డంగా వేయి చేతులు చాచి
నా కోసం ఒక గూడు నిర్మించింది.
నిప్పులు చిమ్ముతో సాగుతున్న సూర్యరథం ధూళి, లోకం పైన.
అకళంకమైన ఆనందపు నీడ ఇక్కడ, ఈ కిందన.

పండిన ఫలాల వెచ్చని హెచ్చరికల సౌరభంతో
బరువయిన తీపిగాలులు మృదువుగా స్పృశించి అలరిస్తున్నాయి
కాని కిందన పోగుపడ్డ యీ ఎండుటాకులు
నన్ను కలవరపెడుతూనే వున్నాయి.
ఏమో బహుశా వీటికింద ఆ స్త్రీ దేహం దాగివుందేమో.

తాకి చూద్దునా టపటపలాడుతూ స్కాండల్స్
ఆ చప్పుడు మధ్యనుంచే నిశ్శబ్దంగా పక్కకి ఒత్తిగిలిన
నిండు వక్షోజాల ఏప్రిల్ అందాలు
నిద్రపోతూనే ఈ కన్య ఒక చేత్తో నన్ను బలంగా దగ్గరకు లాక్కుంది.

ఒక ఈదురుగాలి రానీ
ధూళి లేపుతో అనుమానపు కళ్ళని పొడుస్తో ఈ ఆకులు
పక్షులై ఎగరనీ
చేతులు చాపి రక్షించుకొంటోన్న జీవితాగ్రం నుంచి
తొడిమ ఒడలి మహానంద సాఫల్యంతో ఆ ఫలం నేలరాలనీ
సాహసవంతమైన ఆ పిరుదుల ఒత్తిడిలో నా కళ్ళు మూసుకుపోనీ
వాన పడనీ.

1990

# A Green Light Full of Life

A green light filled with life spread across the sky.
The sun's fiery chariot scattered dust above,
Unstained joy spread below.

A sweet breeze brings the scent of ripe cashew fruit.
Yet late autumn leaves still trouble me-
Perhaps concealing her beneath.

Amid the clatter of scandals,
The moment I swept the leaves away,
April turned her full breasts toward me
And she drew me close in her sleep.

Let the wind howl,
Let birds peck at prying eyes,
Let these leaves scatter,
Let ripe fruit fall from the bough,
Let the warmth of her embrace unmake me,
And let the spring rain fall soft.

2022

# ఓల్డ్ స్పైస్ మస్క్

ఈ ప్రాచీన మహాసుగంధం కోసం
ఏ పర్వతసానువుల్లోనో
ఇంకా ఆ హరిణం వెతుకుతులాడుతూనే వుంటుంది.

నీవు నా ఎదట వున్నన్నాళ్ళూ
ఈ సుగంధమే జ్ఞప్తికి లేదసలు
నిండుతనువు ఒక నవచందన తరువుగా
నీ జడపాయల్లోంచి ప్రవహించిన పరిమళాలు
అన్ని దేశాల సుగంధాల గాథనీ మరపించినాయి.

దూరదేశంలో ఒంటరి వేళ
నా ఒంటినిండా చిమ్మిన ఈ సుగంధంలో
నీ కన్నుల నల్లని రెక్కలు టపటపలాడి
నా గదినిండా కమ్ముకున్న తుపాను.

దేవదారు తరు పంక్తుల మధ్య
సాయంసంధ్యావేళలో
నెమ్మదిగా సాగుతున్న కస్తూరి మృగాల గుంపు
వాటిని వెన్నంటే ఒక మహాప్రాచీన సుగంధ ధూళి.

తన గుంపు నుంచి తప్పించుకుని
ఒంటరిగా ఆరాటంతో
ఈ ప్రాచీన మహాసుగంధం కోసం
ఏ పర్వత సానువుల్లోనో
ఇంకా ఆ హరిణం వెతుకుతులాడుతూనే ఉంటుంది.

1990

## Old Spice Musk

The deer might still be seeking
This ancient scent
Across the mountain slopes.

When you were near,
This perfume never crossed my mind.
Like aged sandalwood,
The fragrance of your hair
Eclipsed all other scents.

Far from home, in this remote hour,
When I sprayed this perfume on my skin,
Tears broke loose, your dark eyes rose before me,
And a storm raged all around.

In the dense deodar woods,
In the fading dusk,
The herd of musk deer moves slowly.
A mist of ancient musk hangs in the air.

Away from its herd,
One deer still roams,
Seeking this ancient scent.
It wanders the mountain slopes
With all its longing, all its unrest.

2022

## కానుగ చెట్ల గుబుర్లలో

కానుగ చెట్ల గుబుర్లలో తడుస్తోన్న వాన
తేమగా పరచుకున్న నీడల్లో
రాలుతున్న పూలు రహస్యమాడుతున్న
గుసగుసలు.
ఏ మృదువైన జ్ఞాపకం బాధపెడుతోంది నిన్నిపుడు?

ఎంత రాత్రయినా
నువ్వు నీ ఇంటికి తిరిగివస్తావని
ఈ చెట్లు నీకోసం ఎదురుచూస్తాయి.
వాటిని కావిలించుకోవాలనిపించదా?
అయినా నీ మొద్దునిద్ర నీది.

ఏ మహర్లోకానికో దారిచూపే నక్షత్ర దీపాల్ని ఒదిలిపెట్టి
ఆ పెదవుల చీకట్ల దగ్గరే ఆగిపోతావు
ఇంతదాకా వినబడని ప్రేమభాషనేదో వినాలని.

లోపలయినా బయటయినా
నీకు నువ్వే బందీవి
ప్రతి మోహపూరిత సందేశానికీ బానిసవి.

నీ పెదాలు ఆ పెదాల్ని అందుకున్న ఆ ఒక్క క్షణం మటుకు
నువ్వు జీవితంలోకి స్పృహ తప్పుతావు
ఇక జీవించినంతకాలం జ్ఞప్తి చేస్తుంటాయి
చెమ్మగిలిన నీ చలితాధరాలు
ఒణుకుతూ
ఇదే మరణం ఇదే జీవితం ఇదే జీవితం ఇదే మరణమని.

1990

## Under the Canopy of the Pongamia

Under the dark canopy of pongamia trees,
It rained.
In rain-soaked shadows,
Fallen petals whispered secrets.
What delicate memory troubles you
At this moment?

Even in the depths of night,
The trees wait for your return.
Don't you long to embrace them?
But you lie lost in sleep.

Forsaking the luminous worlds of stars,
You linger still upon those dusky lips.
You long to hear a language of love not yet spoken.

Whether inside or outside,
You are a prisoner of yourself,
A slave to every moment that stirs you.

Only when your lips reach her lips
Do you faint into life.
Then those trembling lips
Remind you all your days
That this is death, this is life, and this is death.

2022

## ప్రేమించడమంటే

తామరతూడులు ఆ బాహువులు నా బాహువుల్లో
ఆ ఆంతరంగిక విషాదాగ్ని నా ప్రచండదేహమండలమంతటా
ఆ చంచల నేత్రాలు
ఆ పవిత్ర మోహవీక్షణాలు. ..

ప్రేమించడమంటే బలంగా కావిలించుకుని చంపుకోవడం.

అశ్లీలమైన ఆ దివ్య ఊరువుల మధ్య వర్షించే నిష్కళంక దయావృష్టిలో
అల్లిబిల్లిగా అల్లుకున్న ప్రాచీన కేశతమస్సు
నీ వేళ్ళ రహస్యమధురోష్ణతలో
గిగిలగిలలాడే ఆ సీతాకోక చిలుక ఒణుకులో
స్పర్శ ఒక ఆరని జ్వాల.

ప్రేమించడమంటే వేళ్ళకొసల్తో స్వర్గాన్ని తాకి చూడటం.

పాలుగారే చెక్కిళ్ళు, పసినేత్రాలు
నీవు ప్రేమించిన ప్రతి పడతీ నీ తల్లి, నీ తనయ
కనుకనే ఆ లేతరొమ్ముల ఎదట
నీవొక చిన్నబిడ్డగా
నీ బుల్లిపెదవులతో మారాం చేస్తావు.
వివిక్త ప్రసన్నంగా ఆ నా బంగారు తల్లి నిన్ను దయతలచగా
ఆమెను నిలువెల్లా హత్య చేసి నువ్వు పునరుజ్జీవిస్తావు. ..

ప్రేమించడమంటే ఎంతో పుణ్యం చేసుకున్న ఒకే ఒక్క పాపం.

1991

## The Pious Sin

Those lotus stalk arms are entwined in mine.
That inner fire of misery spreads my entire being
Those restless eyes and those lustful, sacred looks. ..

Love means killing each other with a deep embrace.

Streams of taintless mercy flow forth from
holy profane thighs.
Primordial darkness engulfs the hair there.
In the sweet-ardour of your fingertips,
the butterfly quivers.
Touch is a flame that never burns out.

To love is to touch heaven with your fingertips.

The pink cheeks, childlike eyes
Whenever you loved a girl,
she became your mother and daughter.
You insist, like a child, on touching her tender breasts
with your tiny lips.
When the divine child reveals her grace only to you,
It is as if you kill her, and then resurrect yourself.

To love is to commit the one and only pious sin.

2022

## ముంచుకొస్తున్న వానలు

అడవుల పైన గ్రామాల పైన కురుస్తున్న వానలు
ధారాపాతంగా వానలు
ఎడతెరిపిలేని వానలు.

చెట్లమధ్య నీ ఇంట్లో
దీపం వెలుతుర్లో
నువ్వు వింటున్న వీణ ఎవరిది?
వయొలిన్ ఎవరిది? వేణువు ఎవరిది?

గర్జిస్తున్న ఫిరంగులు, బాంబులు
చుట్టబెడుతున్న తిరుగుబాటు దళాలు, బావుటాలు
కత్తుల మధ్య వర్షిస్తున్న నెత్తురు
ఆ కొండల మధ్య ఆ ఏటవాలు లోయ అంచుల్లో
తలెత్తిచూసే ప్రభాత పుష్పాలు.

పరాజయం ఒక గాటు
దాన్నుంచి విషం ఒక రహస్యక్రిమిలా నీ రక్తంలో ప్రవేశిస్తుంది
చీకట్లు, భయాలు, ఇంద్రియ సుఖాలు ఆ వెనక.

చలిగాలుల్లో తడిసి ఒణికి
నీ ఇంటితలుపు తట్టే పనిపిల్ల
దాని కళ్ళు చూడు
అడవులపైనుండి ముంచుకొస్తున్న వానలు.
గ్రామాల్ని చుట్టబెడుతున్న వానలు.
ఎడతెరిపిలేని వానలు.
ధారాపాతంగా వానలు.

1991

## Engulfing Rains

Rain drowns the forests and villages.
Engulfing.
Restless.

Under the lamplight in your house among the trees,
What music are you listening to?
In what mood? To what melody?

Out there: bombs dropping, cannons roaring,
Insurgents fighting, flags fluttering,
Swords clattering in the distance.
Yet in the valley on the mountainside,
Peeking through the blanket of rain-
Morning flowers.

The wound of defeat runs deep.
Poison seeps into the body like infection.
What follows: darkness, fear,
And the grasping for sensual pleasures.

In the cold winds of these rainy days,
The worker knocks at your door.
Look into her eyes.
Streams of rain lashing the forests,
Devastating rain ravaging the villages.
Relentless.
Restless.

2022

## ఒంటరి చేలమధ్య ఒక్కత్తే మన అమ్మ

నాగళ్ళు చాళ్ళు తీసినప్పుడు
గింజలు చల్లినప్పుడు
నాట్లు నాటినప్పుడు
కంకుల్లో పాలు పొంగినప్పుడు
ఆశగా, అవలంబనగా మన అమ్మ.

పైర్లు నిండుగా ఒంగినప్పుడు
పాటలప్పుడు, పంటల కోతలప్పుడు
పంటచేటల్తో తూర్పు కెత్తినప్పుడు
తృప్తిగా అన్నం ముద్ద కలిపినప్పుడు
దయగా, ధైర్యంగా మన అమ్మ.

కలలు కన్నప్పుడు
కనీళ్ళు పొంగినప్పుడు
పొద్దు పొడిచినప్పుడు
పొద్దు కుంగినప్పుడు
ఒక్కరీతినే కన్న తల్లి మన అమ్మ.

ఒంటరిచేల మధ్య
ఒక్కత్తే మన అమ్మ.

(కర్నూలు పట్టణం సరిహద్దుల్లో వెలిసిన చల్లనితల్లి ఎల్లమ్మను స్మరిస్తూ)

1991

## In the Lonely Fields, Alone, Our Mother

When the plough turns the earth,
When the seeds are sown,
When we transplant the seedlings,
When the grain stalks ripen,
All the while, all through,
We have our mother,
Our hope, our shelter.

While the crops bloom golden,
While we sing at the paddy harvest,
While we winnow grain in the slanting light,
While we take our first bites of the new rice,
All the while, all through,
We have our mother,
Our courage, our comfort.

Through dreams and tears,
Through dawns and dusks,
All the while, all through,
We have our mother-
Even-tempered, ever kind.
In the lonely fields, alone, our mother.

*(For Ellamma[12], village goddess of Kurnool)*

2022

## పసిపిల్లలు ఆ కళ్ళు

ఆమె ఉన్నత వక్షం మీంచి అలవోకగా జారిన
జడపాయల్ని తాకుతుండగా
పురాతనమైన పిలుపు ఏదో తాకింది వేళ్ళని.

ఆ కళ్ళకేసి చూసాను.
అమాయికమైన పసిపాపలు
ఇంటిగడప చెంతనే
తల్లికోసం కాచుకున్నట్టు వున్నాయవి.

అశ్వాన్నెక్కి యుద్ధం వైపుగా
మైదానాల్లోకి సాగిపోయిన
ఏ వీరుడి కోసం
వెతుక్కుంటూ పోయిందామె?

అన్ని తెరలూ దింపెయ్యి.
ఆ చీకట్లో
ఒకే ఒక్క దీపాన్ని వెలిగించి
వెతుకులాడు.

పసిపిల్లలు ఆ కళ్ళు
దిగులుగా ఎదురుచూస్తూనే వున్నాయి.

1991

## Small Children, Those Eyes

As I caressed her long hair,
Spread over her ripe breasts,
My fingers felt an ancient call.

When I saw those eyes,
They looked like small kids
Waiting for their mother.

Where did she go?
Where did her eyes go
Following her hero on a steed
On a battlefield?

Close all the curtains.
Grope in the darkness
With only a small lamp in hand.

Still waiting are the small kids,
A pair of forlorn eyes.

2022

## ఒక్క మహాలింగనంతో

ఒక్కరోజులో ఎవరూ
ప్రజలకు చేరువ కాలేరు

ఒక్క గాఢాతిగాఢమైన
నిర్ణయంతోనో
కఠోరమయిన ప్రతిజ్ఞతోనో
దహించివేసే ద్వేషంతోనో
పగతోనో, పరాక్రమంతోనో
నువ్వు ప్రజలకోసం
ఉద్యమించగలవు-కానీ
చేరువ కాలేవు.

తీవ్రాతితీవ్రమైన
ఖండనలతోనో, దూషణలతోనో
శరసంధానంతోనో
శత్రుగర్భమృత్యు రహస్య చేదనంతోనో
నువ్వు ప్రజలకోసం
కడదాకా సంగ్రామించగలవు
కానీ, చేరువ కాలేవు.

ఒకే ఒక్కటనుకొనే ఏ ఒక్క మార్గంలోనూ
ఎవరూ ప్రజలకు చేరువ కాలేరు.

నిలువెల్లా గాయలతో
నెత్తిన కంటకకిరీటంతో
హృదయం నిండా పొదివిన
పరిమళభరిత పుష్పాలతో

## Not in a Single Day
## Nor in a Single Way

No one can draw close to the people
in a single day.

No one draws close with one resolute decision,
with a rigid vow,
with hatred that burns and with vengeance that sears,
or with valor alone.

With fiercest condemnations,
with darkest curses,
with bow strung and arrow set,
with knowing beforehand
the secret of the enemy's death-
you can fight to the very end,
but you cannot draw close to the people.

By one path alone,
held as the sole truth,
no one can draw close to the people.

With wounds bleeding on your body,
thorns crowning your head,
flowers blooming fragrant in the heart-
with humor enduring and tears swelling,
with gentle smiles,
with the surge of dawn, the fade of dusk,
with the gloom of nights-
straying in solitude, surging with masses,

పరిహాసాల్తో, కన్నీళ్ళతో
మందహాసాల్తో
ఉదయాస్తమయాల ఉద్వేగాల్తో
రాత్రుల దిగుల్తో
ఒంటరితనంలో, సమ్మర్దంలో
కుడిఎడమలతో
నేత్రాలతో, వీనుల్తో
పాదాల్తో, హస్తాల్తో
పుస్తకాల్తో, పాశాల్తో
అంకుశాల్తో, ఇక్షుదండాల్తో
అనేక రోజుల తరబడి
అనేక జన్మల ఒడిదుడుకులమీంచి
అన్ని దిశలుగా
అనేక మార్గాల్లోంచి
సాధ్యమయ్యే ఒకే ఒక్క
మహాలింగనంతో తప్ప
ఒక్క రోజులో ఎవరూ
ప్రజలకు చేరువ కాలేరు.

1992

facing eyes, turning backs–
with walking feet and working hands,
with books that free, with noose that binds,
with goading strokes and sweetening canes–
day after day, over countless days,
through the tumult of many lives,
in all directions,
down countless paths–
only with one large embrace
that weaves all paths together
you can draw close to the people.

No one can draw close to the people
in a single way.

2025

# Notes

1. *Ajanta*: Penumarti Viswanatha Sastry (1929-1998), writing under the pen name Ajanta, was a modernist Telugu poet who poignantly depicted the loneliness of modern man with an altogether new diction.

2. *Sandhyavandanam*: A twilight ritual in which water is offered to the goddess Sandhya twice or thrice daily. The poet reimagines this practice, suggesting that his reverent observation of evening sunlight falling upon his table becomes the sandhyavandanam he is capable of performing.

3. *Argemone mexicana*: Argemone mexicana (Mexican poppy) is a prickly yellow-flowered plant found in rural India. This extremely hardy plant thrives in drought conditions and poor soil.

4. *K.K.Hebbar*: Padma Bhushan K. K. Hebbar (1911-1996) was an Indian painter and art educator. His 1966 painting *The Birth of Poetry* (oil on canvas) depicts the Valmiki legend: the sage cursing a hunter for killing one of two mating doves.

5. *Sangita Ghose*: A poem built around a fictional character, drawing inspiration from the famous Bengali poem *Banalata Sen* (1934) written by Jibanananda Das (1899-1954).

6. *Poem of Pity*: From Young India, 6-10-1921, p. 36

7. *Gangalamma*: The tribal goddess of the Konda Reddis of the Eastern Ghats. An annual festival is celebrated invoking her blessings for bountiful rainfall.

8. *Kandukuri Veeresalingam* (1848-1927) was a social reformer known as the father of modern prose in Telugu. A prolific writer, translator, and satirist, he made significant contributions to Telugu literature.

9. *Noor Jehan* (1926-2000) was a legendary playback singer known as *Malika-e-Tarannum* (Queen of Melody) and one of the subcontinent's most celebrated voices.

10. *Rebecca*: This poem refers to the celebrated sculpture Veiled Rebecca, carved by Italian sculptor Giovanni Maria Benzoni in 1876 and displayed at the Salar Jung Museum, Hyderabad. The work is considered an artistic marvel for the sculptor's extraordinary skill in rendering the veil with striking realism, creating the illusion of translucent fabric carved in marble.

11. *Natasha Rostova* is one of the most memorable characters in Count Leo Tolstoy's (1828-1910) epic novel War and Peace (1869) and hailed as Tolstoy's ideal representation of womanhood.

12. *Ellamma*: Ellamma, also known as Renuka Devi is a village goddess mostly found in the Deccan area. There is a temple for her on the outskirts of Kurnool town and this poem is a hymn addressed to her.

Vadrevu Ch Veerabhadrudu

# SONG OF MY VILLAGE

## Selected Poems 1982-1992

A bilingual edition

Vadrevu Ch Veerabhadrudu (b. 1962) is a retired Indian Administrative Service officer, Andhra Pradesh cadre, known for his exceptional contributions to access, quality, and equity in general and tribal education.

A Telugu poet and writer, his prolific body of work includes over 70 books on literature, art, education, philosophy, and travel. His translations span Sanskrit, Prakrit, Tamil, and Chinese poetry; works by Basho, Basaveshwara, Kabir, Walt Whitman, including the Psalms and the Song of Songs; philosophers including Plato and Kant; and visionaries like Gandhi, Tagore, and Dr. A.P.J. Abdul Kalam. He received the Sahitya Akademi Award for translating Dr. Kalam's *Ignited Minds*.

This collection features 45 self-translated poems from his first two volumes: *Nirvikalpa Sangitam* (1986) and *Ontari Chela Madhya Okkatte Mana Amma* (1995), capturing the diverse inner and outer realms he explored in his twenties.

